

PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి: 11  సంచిక : 04  గుంటూరు  గురువారం  01-10-2026  పేజీలు : 4  వెల : 2/-







- చీటింగ్ కేసుల్లో వైసీపీ మాజీలు ఉక్కిరి బిక్కిరి
- ఒకే సామాజికవర్గం.. ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు
- ఒకరిపై రూ.3 కోట్ల రుణం ఎగవేత అభియోగం
- మరొకరిపై గండిపేట భూకబ్జా కేసు

*క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్*

**అధికారం ఉన్నప్పుడు రాజకీయంగా వెలుగు వెలిగిన ఇద్దరు నేతలు.. అధికారం దూరమైన తర్వాత కేసుల వ్యవహారాల్లో వార్తల్లోకి రావడం.. ప్రస్తుతానికి వారి రాజకీయ ప్రస్థానంలో 'బ్యాడ్ టైమ్'గా మారింది.ఒకప్పుడు అసెంబ్లీ వేదికగా అధికారాన్ని చలాయించారు.. నియోజకవర్గాల్లో రాజకీయంగా చక్రం తిప్పారు.. పార్టీ అధికారంలో ఉన్నంతకాలం తమదైన శైలిలో హవా సాగించారు. ఇప్పుడు పరిస్థితి మారింది. అధికారం పోయింది.. పదవులు దూరమయ్యాయి.. తాజాగా కేసులు వెంటాడుతున్నాయి. మరీ ఆసక్తికరంగా ఒకే పార్టీ.. ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల పేర్లు వేర్వేరు మోసపూరిత వ్యవహారాల కేసుల్లో తెరపైకి రావడం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌పై రూ.3 కోట్ల రుణం వ్యవహారంలో చీటింగ్, పత్రాల ఆరోపణలతో కేసు నమోదవగా.. వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గండిపేట భూ వ్యవహారంలో నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, పత్రాల కేసులో నిందితుడిగా ఉన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలిద్దరి చుట్టూ కేసులు చుట్టుముట్టటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుటుంది.**




### అధికారంలో ఎమ్మెల్యేలు.. ఇప్పుడు కేసుల్లో పేర్లు

2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టిన వారిలో అన్నాబత్తుని శివకుమార్, బొల్లా బ్రహ్మనాయుడు ఉన్నారు. ఒకరు తెనాలి నుంచి.. మరొకరు వినుకొండ నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలే. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఇద్దరూ తమ నియోజకవర్గాల్లో కీలక నేతలుగా కొనసాగారు. అయితే 2024 ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎమ్మెల్యే పదవులు కోల్పోయిన కొద్ది కాలానికే ఇద్దరి పేర్లు వేర్వేరు కేసుల వ్యవహారాల్లో వినిపించడం చర్చకు దారితీసింది.

### రూ.3 కోట్ల రుణం.. శివకుమార్‌పై కేసు

తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌పై నమోదైన కేసు రుణం, తనఖా ఆస్తి, పత్రాల వ్యవహారానికి సంబంధించినది. ఐకేఎఫ్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెనాలి వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2019లో శివకుమార్ భార్య పుష్పకు సంబంధం ఉన్న ఏపీజే ఇంపెక్స్ సంస్థ రూ.3 కోట్ల రుణం తీసుకున్నట్లు ఫైనాన్స్ సంస్థ ఫిర్యాదులో పేర్కొంది. ఈ రుణానికి శివకుమార్ హామీదారుగా వ్యవహరించినట్లు తెలిపింది. రుణం కోసం తెనాలిలోని 1,200 గజాల స్థలాన్ని తనఖా పెట్టినట్లు పేర్కొంది.

అయితే రుణం తిరిగి చెల్లించకపోవడంతో ఆస్తిని పరిశీలించే సమయంలో అసలు వివాదం వెలుగులోకి వచ్చిందని సంస్థ ఆరోపించింది. తనఖా పెట్టిన 1,200 గజాల్లో 500 గజాలను 2012లోనే ఇతరులకు విక్రయించినట్లు రికార్డుల ద్వారా తెలిసిందని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో అప్పటి లావాదేవీలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. రుణం, వడ్డీ బకాయిలు కలిపి మొత్తం భారీగా పెరిగిన ట్లు ఫైనాన్స్ సంస్థ పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారంలో శివకుమార్‌తో పాటు ఆయన భార్య పుష్ప, మరో వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమా చారం. తీవ్రమైన సెక్షన్లు ఈ కేసులో పెట్టిన ట్లు తెలుస్తుంది.

### గండిపేట భూముల వ్యవహారంలో బొల్లా

మరోవైపు వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పేరు తెలంగాణలోని గండిపేట భూ వ్యవహారంలో తెరపైకి వచ్చింది. ప్రభుత్వ భూమికి సంబంధించి నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, కల్పిత అధికారిక పత్రాలను ఉపయోగించి భూమిపై హక్కులు కల్పించేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై నర్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు.

ఈ వ్యవహారంలో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అంశం ఉన్నట్లు దర్యాప్తు సంస్థల విచారణ లో తేలింది.నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, ఇతర అధికారిక పత్రాల సృష్టి, వాటి వినియోగంపై దర్యాప్తు సాగినట్లు సమాచారం.

ఈ కేసులో బొల్లా బ్రహ్మనాయుడు పేరు నిందితుడిగా ఉండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. భూమి యాజమాన్యం, పత్రాల చెల్లుబాటు, ప్రభుత్వ ఉత్తర్వుల నిజానిజాలు వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

### ఒకే పార్టీ.. ఒకే సామాజికవర్గం

ఈ రెండు వ్యవహారాల్లో రాజకీయంగా ఆసక్తిని పెంచుతున్న మరో అంశం ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల నేపథ్యమే. అన్నాబత్తుని శివకుమార్, బొల్లా బ్రహ్మనాయుడు ఇద్దరూ వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలే. ఇద్దరూ కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు తెనాలి నుంచి.. మరొకరు వినుకొండ నుంచి వైసీపీ తరఫున అసెంబ్లీకి వెళ్లారు. ఒకే పార్టీ, ఒకే సామాజికవర్గం నుంచి వచ్చిన ఇద్దరు మాజీ ప్రజాప్రతినిధుల పేర్లు ఇప్పుడు వేర్వేరు కేసుల్లో వినిపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారం పోయింది.. కేసులు చుట్టుముట్టాయి. 2024 ఎన్నికలతో వైసీపీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఆ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ కేసులు, దర్యాప్తులను ఎదుర్కొంటున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు శివకుమార్, బొల్లా పేర్లు కూడా చర్చకు రావడం ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది. ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలో నియోజకవర్గ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు నేతలు..

02

## గిల్ డబుల్ ధమాకా.. రోహిత్ హిట్ షో.. 400+ టార్గెట్‌ను ఊదిపారేసిన భారత్

02

## గుసగుస..!




## పేదలకు గరిష్ఠ ప్రయోజనం.. పాలనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- సంక్షేమ పథకాల కన్వర్జెన్స్‌తో పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలని సీఎం ఆదేశం
- ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు ఐఐఎం, ఐఐటీల్లో శిక్షణ ఇచ్చే అంశంపై పరిశీలన
- పీ4 కార్యక్రమం పర్యవేక్షణకు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థ ఏర్పాటు
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచన
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం




రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను సమన్వయం చేయడం ద్వారా పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పాలనలో నాణ్యత, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఐఐఎం, ఐఐటీల వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం 'పేదల సేవలో – సంక్షేమ కార్యక్రమాల కన్వర్జెన్స్' అనే అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన జూమ్ వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రతి పేద కుటుంబానికి సగటున 4 నుంచి 5 పథకాలు అందుతున్నాయని, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం వంటి పథకాలన్నింటినీ సమన్వయం చేసి లబ్ధిదారులకు మరింత అండగా నిలవాలని సూచించారు. పేదరికం, ఆర్థిక అసమానతలు లేని నియోజకవర్గాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. పీ4 (ప్రజలు–ప్రభుత్వం–ప్రైవేటు భాగస్వామ్యం) మోడల్ అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు పీ4 కార్యక్రమం కింద చేయూతనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పాలనలో సాంకేతికతను జోడించడం ద్వారా పౌర సేవలను మరింత సులభతరం చేయవచ్చని సీఎం పేర్కొన్నారు. సేవలను సమర్థంగా అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

## గుడ్‌న్యూస్.. అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

- 'నో యూపీఐ డే' నిరసనను విరమించుకున్న వ్యాపార సంఘాలు
- నిర్మలా సీతారామన్‌తో వ్యాపార ప్రతినిధులు భేటీ తర్వాత నిర్ణయం
- వ్యాపారుల సమస్యలను పరిశీలిస్తామని కేంద్రం భరోసా
- రూ.2,000 పైన యూపీఐపై 0.4 శాతం ఫీజు ప్రతిపాదన నేపథ్యంలో తొలుత నిరసనకు పిలుపు
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉన్న కొత్త ఫీజు




యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జ్‌కి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న 'నో యూపీఐ డే' నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జ్‌తో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జ్‌పై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## బ్యాడ్ టైమ్

**మొదటిపేజి తరువాయి**

ఇప్పుడు ప్రజా సమస్యల కంటే కేసుల కారణంగా వార్తల్లో నిలుస్తుండటం వారి రాజకీయ ప్రస్థానంలో గమనించదగ్గ పరిణామంగా మారింది.

**రాజకీయంగా ఎటు..?..** ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలపై నమోదైన కేసులు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నాయి. ఆయా కేసుల్లో ఆరోపణలు నిజమా? కాదా? అన్నది దర్యాప్తు, న్యాయ ప్రక్రియలో తేలాల్సి ఉంది. అయితే ఒకే పార్టీకి చెందిన, ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల పేర్లు ఒకేసారి కేసుల వ్యవహారాల్లో ప్రముఖంగా వినిపించడం మాత్రం వైసీపీ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

## ఏపీలో SIR గడువు పొడిగింపు.. అధికారులకు కీలక ఆదేశాలు

- అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం
- అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం
- కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న పూర్తి కావాల్సి ఉండగా, తాజాగా మరో వారం పాటు గడువు పెంచడం గమనార్హం. కొత్త షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఈ గడువులోగా వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఈసీ ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న విచారణలు (హియరింగ్‌లు), ముఖ్యంగా నో-మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీ కేసులు, ఫారం 6, 7, 8 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో ఈ పొడిగింపు ఇచ్చినట్లు పేర్కొంది. కాగా, 2026 జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన విషయం తెలిసిందే. మారిన తేదీల వివరాలను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈసీ అధికారులను సూచించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మేఘాలయ వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా ఓటర్ల జాబితా సవరణ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది.

## డీఎంకేకు అనుబంధ సంస్థగా అన్నాడీఎంకే: సీఎం విజయ్ సంచలన ఆరోపణ



తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్, ప్రతిపక్ష అన్నాడీఎంకేపై సంచలన ఆరోపణలు చేశారు. ఒకప్పుడు బీజేపీకి చేరువగా ఉన్న అన్నాడీఎంకే, ప్రస్తుతం ప్రతిపక్ష డీఎంకేకు అనుబంధ సంస్థగా మారిపోయిందని విమర్శించారు. తిరుప్పూర్ జిల్లాలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం ఈ వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉపఎన్నికలో టీవీకే అభ్యర్థి సత్యభామ తరఫున విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల పనితీరు, ప్రయోజనాలు ఒక్కటేనని ఆరోపించారు. ఇది దివంగత నేతలు ఎంజీఆర్, జయలలితల ఆశయాలకు ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. "దుష్టశక్తి" అయిన డీఎంకేకు అసలైన ప్రత్యామ్నాయం తమ పార్టీయేనని, అందుకే సత్యభామను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తాను కేవలం ముఖ్యమంత్రిగానే కాకుండా, ప్రజలందరికీ "మేనమామ"గా అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిన సంక్షేమ పథకాలను సీఎం విజయ్ గుర్తుచేశారు. 717 టాస్మాక్ దుకాణాల మూసివేత, మహిళ రక్షణ కోసం "సింగప్పెన్ స్పెషల్ ఫోర్స్" ఏర్పాటు, మాదకద్రవ్యాల నిర్మూలన చర్యలు, వరి, పాల సేకరణ ధరల పెంపుతో పాటు నవజాత శిశువుల కోసం ప్రవేశపెట్టిన "తైమామన్ గోల్డ్ రింగ్" వంటి పథకాలను వివరించారు. అలాగే మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం అక్టోబర్ 3 నుంచి "వెట్రి పయనం" పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని విస్తరిస్తున్నట్లు, "అన్నపూరణి సూపర్ సిక్స్" ఎల్పీజీ పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ధర్మపురి అన్నాడీఎంకే సిట్టింగ్ ఎమ్మెల్యే సత్యభామ తన పదవికి రాజీనామా చేసి టీవీకేలో చేరడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. సాంప్రదాయంగా అన్నాడీఎంకేకు కంచుకోట అయిన ఈ నియోజకవర్గంలో ఫిరాయింపుల వల్లే ఎన్నికలు వచ్చాయని ఆ పార్టీ నేతలు విమర్శిస్తుండగా, విజయ్ చేసిన తాజా ఆరోపణలతో ధర్మపురి ఉపఎన్నిక ప్రచారం మరింత వేడెక్కింది.

# గిల్ డబుల్ ధమాకా.. రోహిత్ హిట్ షో.. 400+ టార్గెట్‌ను ఊదిపారేసిన భారత్

- వెస్టిండీస్‌పై భారత్ 8 వికెట్లతో ఘన విజయం
- గిల్ 223 పరుగులతో నాటౌట్
- 117 బంతుల్లో గిల్ డబుల్ సెంచరీ
- రోహిత్ 75 బంతుల్లో 101 పరుగులు
- 2-0తో భారత్ సిరీస్ కైవసం





వెస్టిండీస్ 405 పరుగులు చేసింది.. భారత్ ముందు 406 పరుగుల టార్గెట్ పెట్టింది.. కానీ టీమిండియా బ్యాటర్లు ఆ లక్ష్యాన్ని చూసి బెదరలేదు. బంతి బంతికీ ఆధిపత్యం చూపించారు. ఒకవైపు రోహిత్ శర్మ సెంచరీతో పునాది వేస్తే.. మరోవైపు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. కోహ్లీ 29 పరుగులకే వెనుదిరిగినా.. రుతురాజ్ గైక్వాడ్ అండగా నిలవడంతో గిల్ చివరి వరకు నాటౌట్‌గా నిలిచి భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. 43.3 ఓవర్లలో 406/2తో లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది.

**405కు సమాధానం 406.. అదీ 43.3 ఓవర్లలో!**

టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు వెస్టిండీస్ బ్యాటర్లు గట్టి సవాల్ విసిరారు. జాన్ క్యాంప్‌బెల్, షై హోప్, అమీర్ జాంగూ సెంచరీలతో చెలరేగడంతో విండీస్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 405 పరుగులు చేసింది. ఇది వన్డేల్లో వెస్టిండీస్‌కు అత్యధిక స్కోర్. భారత్‌పై కూడా వారి అత్యధిక వన్డే స్కోర్ ఇదే.

కానీ 406 పరుగుల లక్ష్యం భారత్‌కు ఏమాత్రం భారంగా అనిపించలేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ మొదటి నుంచే విండీస్ బౌలర్లపై ఎదురుదాడి చేశారు. ఓపెనింగ్ జోడీ ఏకంగా 255 పరుగులు జోడించి భారీ ఛేదనకు బలమైన పునాది వేసింది.

**హిట్‌మ్యాన్ సెంచరీ.. గిల్‌కు డబుల్ ట్రీట్!**

రోహిత్ శర్మ 75 బంతుల్లో 101 పరుగులు చేశాడు. 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అదరగొట్టిన రోహిత్.. వన్డేల్లో తన 35వ సెంచరీని నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లోనే 12 వేల వన్డే పరుగుల మైలురాయిని కూడా అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన మూడో భారత బ్యాటర్‌గా సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ సరసన నిలిచాడు.

రోహిత్ ఔటైన తర్వాత గిల్ తన జోరును మరింత పెంచాడు. 133 బంతుల్లో 223 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 26 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసిన గిల్.. వన్డే చరిత్రలో అత్యంత వేగంగా 200 పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.

**రెండుసార్లు డబుల్ సెంచరీ.. రోహిత్ తర్వాత గిల్లే!**

గిల్ డబుల్ సెంచరీతో మరో అరుదైన ఘనత సాధించాడు. వన్డేల్లో రెండుసార్లు 200 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ ఘనత రోహిత్ శర్మకు మాత్రమే ఉంది. గిల్ 2023లో న్యూజిలాండ్‌పై తొలిసారి డబుల్ సెంచరీ చేశాడు. ఇప్పుడు గువాహటిలో మరోసారి 200 దాటాడు.

అంతేకాదు.. గిల్ 223 పరుగులు వన్డేల్లో ఒక కెప్టెన్ చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా కూడా నమోదైంది. 62 బంతుల్లో సెంచరీ చేసిన అతడు భారత కెప్టెన్‌గా వేగవంతమైన వన్డే సెంచరీ రికార్డును కూడా అందుకున్నాడు.

**కోహ్లీ నిరాశ.. గైక్వాడ్ అండ**

రోహిత్ ఔటైన తర్వాత విరాట్ కోహ్లీ క్రీజులోకి వచ్చాడు. అయితే తొలి వన్డేలో సెంచరీతో అదరగొట్టిన కోహ్లీ ఈసారి 29 పరుగులకే వెనుదిరిగాడు. దీంతో భారత్‌కు చిన్న ఎదురుదెబ్బ తగిలినప్పటికీ గిల్‌పై దాని ప్రభావం పడలేదు.

కోహ్లీ తర్వాత వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ బాధ్యతగా ఆడాడు. గిల్‌తో కలిసి మ్యాచ్‌ను ముగించాడు. గైక్వాడ్ 37 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరోవైపు గిల్ చివరి వరకు అజేయంగా నిలిచి 223 పరుగులతో భారత చరిత్రాత్మక విజయానికి హీరోగా మారాడు.

**భారత్ ఖాతాలో చరిత్రాత్మక ఛేదన**

406 పరుగుల లక్ష్యాన్ని 43.3 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. వన్డేల్లో తన అత్యధిక విజయవంతమైన ఛేదనను నమోదు చేసింది. ఇంతకుముందు భారత్ అత్యధికంగా 362 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఇప్పుడు 406 పరుగులతో ఆ రికార్డును భారీగా మెరుగుపర్చింది. 400కుపైగా లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన ప్రపంచంలో రెండో జట్టుగా కూడా భారత్ నిలిచింది. ఇక విండీస్ ఇన్నింగ్స్‌లోనూ రికార్డులే. ఒకే ఇన్నింగ్స్‌లో జాన్ క్యాంప్‌బెల్, షై హోప్, అమీర్ జాంగూ సెంచరీలు చేశారు. విండీస్ వన్డే చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేయడం ఇదే తొలిసారి.

**రోహిత్ రికార్డుల జోరు**

రోహిత్‌కు ఈ మ్యాచ్ మరో రెండు మైలురాళ్లను అందించింది. 12 వేల వన్డే పరుగుల క్లబ్‌లోకి చేరిన అతడు ఈ మార్క్‌ను 282 ఇన్నింగ్స్‌ల్లో అందుకున్నాడు. విరాట్ కోహ్లీ 242 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించగా.. రోహిత్ రెండో వేగవంతమైన భారత బ్యాటర్‌గా నిలిచాడు.

భారత గడ్డపై వన్డేల్లో 200 సిక్సర్లు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా కూడా రోహిత్ నిలిచాడు. దీంతో గువాహటి మ్యాచ్ అతడి రికార్డుల జాబితాలో మరో ప్రత్యేక అధ్యాయంగా మారింది.

## పూర్తి నిషేధం లేదు.. దీపావళి బాణసంచాపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- 24 గంటల పాటు కాల్చేందుకూ అనుమతించలేని స్పష్టీకరణ
- నిర్దిష్ట సమయాలపై నిబంధనలు వచ్చే అవకాశం
- గ్రీన్ క్రాకర్స్‌కు షరతులతో అనుమతికి సూచన
- బేరియం క్రాకర్స్‌పై సీపీసీబీ నివేదిక పెండింగ్
- తదుపరి విచారణ అక్టోబర్ 15న



దీపావళి వేళ బాణసంచా కాల్చడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బాణసంచాపై పూర్తిగా నిషేధం విధించేందుకు అంగీకరించబోమని స్పష్టం చేసింది. అదే సమయంలో రోజంతా ఎలాంటి పరిమితులు లేకుండా కాల్చేందుకు కూడా అనుమతించలేమని తేల్చి చెప్పింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి.వరాలేతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. దీపావళితో ముడిపడిన మతపరమైన భావాలను గౌరవిస్తూనే.. వాయు కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఎదురయ్యే ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.

**సమయాన్ని నిర్దేశించే అవకాశం..** బాణసంచా వినియోగానికి నిర్దిష్ట సమయాన్ని నిర్ణయించే దిశగా సుప్రీంకోర్టు మొగ్గు చూపింది. ఏ రకమైన బాణసంచాను ఉపయోగించాలన్న దానిపైనా నిబంధనలు విధించే అవకాశం ఉందని తెలిపింది. తదుపరి తరం జాయింట్ గ్రీన్ క్రాకర్స్‌లో నిర్దిష్ట రకాల బాణసంచాకు అనుమతి ఇవ్వడంపై కోర్టు సానుకూలంగా ఉన్నట్లు తెలిపింది. అయితే వాటి తయారీ విధానం, శబ్ద స్థాయి, షెల్స్ సంఖ్య, పరిమాణం, వరుసగా బాణసంచా కాల్చే మధ్య వ్యవధి వంటి అంశాలపై నిబంధనలు విధించనుంది.

**బేరియం బాణసంచాపై ఇంకా పరీక్షలు**

బేరియం ఆధారిత బాణసంచా వల్ల పర్యావరణంపై పడే ప్రభావంపై కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నివేదికను సమర్పించేందుకు కేంద్రం మరింత సమయం కోరింది. బేరియం ఆధారిత బాణసంచాపై బహిరంగ ప్రదేశంలో పరీక్షలు ఇంకా జరగలేదని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోర్టుకు తెలిపారు. అక్టోబర్ 15 వరకు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో కేంద్రం, నిపుణుల సంస్థలు తమ అంచనాలను పూర్తి చేసేందుకు సుప్రీంకోర్టు సమయం ఇచ్చింది. ఈ అంశంపై తదుపరి విచారణ అక్టోబర్ 15న జరగనుంది.

**ఢిల్లీ-ఎన్‌సీఆర్ అంశంపై ఇప్పుడే ఆదేశాలు లేవు..** బాణసంచాపై పెండింగ్‌లో ఉన్న కొన్ని అంశాలు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌కు సంబంధించిన ఎం.సి. మెహతా కేసులో విచారణలో ఉన్న అంశాలతో ముడిపడి ఉన్నాయని సుప్రీంకోర్టు గుర్తించింది.

ఈ అంశాలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ప్రస్తావించేందుకు పార్టీలకు అనుమతి ఇచ్చింది. అవసరమైతే రెండు కేసుల్లోని ఉమ్మడి అంశాలను కలిపి విచారించే అవకాశం ఉంటుంది.

అయితే ఢిల్లీ-ఎన్‌సీఆర్ అంశంపై ప్రస్తుతం ఎలాంటి ఆదేశాలు ఇవ్వబోమని జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం కోరుతూ దాఖలైన ఇతర పిటిషన్లను మాత్రం విచారించనుంది.

**గతేడాది ఏం జరిగింది?**

2025 అక్టోబర్‌లో దీపావళి సందర్భంగా ఢిల్లీ, పరిసర ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో NEERI ఆమోదించిన గ్రీన్ క్రాకర్స్ పరిమిత విక్రయాలు, వినియోగానికి సుప్రీంకోర్టు అనుమతించింది. ఇందుకు నిర్దిష్ట సమయాలను నిర్ణయించింది. అనుమతించిన బాణసంచానే విక్రయించేలా, వాటిపై నిర్దేశిత క్యూఆర్ కోడ్ ఉండేలా చూడాలని అమలు సంస్థలను ఆదేశించింది. బేరియం ఉన్న బాణసంచాతో పాటు NEERI ఆమోదించని గ్రీన్ క్రాకర్స్‌ను అనుమతించలేదు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బాణసంచా విక్రయాలు, కొనుగోళ్లపైనా నిషేధం విధించింది. దీపావళి సమయంలో గాలి, నీరు, నేల నాణ్యతను పర్యవేక్షించి నివేదికలను కోర్టుకు సమర్పించాలని సీపీసీబీ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లను ఆదేశించింది.

## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు



ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్-అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

## ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం: సీఎం చంద్రబాబు

- విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ
- రూ.28,112 కోట్ల విలువైన భూములపై హక్కులు కల్పించిన ప్రభుత్వం
- పేదల ఆత్మగౌరవానికి ఇది పట్టాభిషేకం అని పేర్కొన్న సీఎం చంద్రబాబు
- అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని తీవ్ర విమర్శలు
- వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి నీళ్లు అందిస్తామని హామీ



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఆయన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. సోమవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'పేదలకు పట్టాభిషేకం' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు ఇప్పటికే పట్టాలు అందజేశాం. ఇప్పుడు విజయవాడలో 26,401 కుటుంబాలకు రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములపై పూర్తి హక్కులు కల్పిస్తున్నాం. ఇది పేదల ఆత్మగౌరవానికి మా ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం" అని పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 60 వేల కుటుంబాలకు రూ.52 వేల కోట్ల విలువైన భూములను అందించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

**గొడ్డలి పార్టీ అంటూ తీవ్ర విమర్శలు**

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019-24 మధ్య పాలకులు ప్రతి ఇంట్లో ఆస్తుల వివాదాలు సృష్టించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజలను భయాందోళనకు గురిచేశారు. సర్వే రాళ్లపై తమ బొమ్మలు ముద్రించుకోవడం కోసం రూ.800 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారు. ఇప్పుడు మేము రాజముద్రతో కూడిన వివాదరహిత పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నాం" అని వెల్లడించారు. పురాణాల్లో యజ్ఞాలకు రాక్షసులు అడ్డుపడినట్లు, తాము చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనికి గొడ్డలి పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. అమరావతి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాయడం, చెరకు తోటలను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

**అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం**

సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి తమ ప్రభుత్వానికి రెండు కళ్లని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "పట్టిసీమను అడ్డుకోవాలని చూసినా, పట్టుదలతో పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరందించాం. వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేస్తాం. అలాగే రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను మూడేళ్ల కాలంలో పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, కేంద్ర గణాంకాల ప్రకారం విమెన్ వర్క్ ఫోర్సులో విశాఖపట్నం, విజయవాడ నగరాలు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పేదలందరికీ సొంత ఇల్లు, ఇంటి స్థలం, కుళాయి కనెక్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేంద్రం కీలక నిర్ణయం... చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం





చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్-సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల (G-secs) రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.

# 94 మంది లబ్ధిదారులకు రూ.64.40 లక్షల చెక్కులు పంపిణీ-చీరాల ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల, సెప్టెంబరు 30 (క్రైం కౌంటర్):** అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 94 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.64,40,521 విలువైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న బాధితులు చికిత్సకు సంబంధించిన నగదు రసీదులతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే, పరిశీలన అనంతరం అర్హులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చీరాల నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,280 మంది లబ్ధిదారులకు రూ.11.11 కోట్ల సీఎం సహాయనిధి అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సీఎం సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, నియోజకవర్గ పట్టణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఈగల్ టీమ్ అధికారుల మెరుపు దాడులు.

## మెడికల్ షాపులు, హోటళ్లపై ఏకకాలంలో తనిఖీలు.. ఐదు హోటళ్లు సీజ్.

## నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు- ఈగల్ టీం డైరెక్టర్ పి. అరుణ్ బాబు.



**క్రైమ్ కౌంటర్ :** నరసరావుపేట-పట్టణంలో డ్రగ్ కంట్రోల్,ఫుడ్ కంట్రోల్, విజిలెన్స్,ఈగల్ టీమ్‌ల అధికారులు సంయుక్తంగా బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు.రాష్ట్ర ఈగల్ టీమ్ డైరెక్టర్ పి.అరుణ్ బాబు ఆధ్వర్యంలో అధికారులు ఐదు బృందాలుగా విడిపోయి పట్టణంలోని మెడికల్ షాపులు,హోటళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మందులను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. అదేవిధంగా ఆహార కల్తీ ఆరోపణల నేపథ్యంలో పట్టణంలోని ఐదు హోటళ్లపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన హోటళ్లను సీజ్ చేశారు.సీజ్ చేయడంతో పాటు సంబంధిత హోటళ్ల లైసెన్సులను కూడా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.అధికారుల ఆకస్మిక తనిఖీలతో మెడికల్ షాపులు,హోటళ్ల నిర్వాహకుల్లో కలకలం రేగింది.అధికారుల తనిఖీల సమాచారం అందడంతో పలుచోట్ల వ్యాపారులు షాపులు,హోటళ్లను మూసివేసినట్లు సమాచారం.

ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అనుమతులు లేకుండా మందుల విక్రయాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాల విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అరుణ్ బాబు స్పష్టం చేశారు.

# గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల ప్రజలు మెడికల్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలి.

## స్థానిక వాలంటీర్లు మరియు ఆశా కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలి.- కలెక్టర్ కృతిక శుక్లా.

**క్రైమ్ కౌంటర్ :** నరసరావుపే-సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట లింగంగుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో కలసి ప్రారంభించారు. ముందుగా మెడికల్ క్యాంప్‌కు వచ్చిన ప్రజల పేర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు.రోగులకు అవసరమైన ఉచిత మందులు, యాంటీబయాటిక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినంత స్టాక్ ఉన్నాయా లేదా అని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మెడికల్ క్యాంపు వద్ద ఏర్పాటు చేసిన ల్యాబ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో ప్రభుత్వ అధినేతగా 25 వసంతాల సుదీర్ఘ సేవలను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు "సేవా సంకల్ప అభియాన్" పేరుతొ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ,గైనకాలజీ , పిడియాట్రిక్స్,ఆంకాలజీ మరియు సైకియాట్రీ వంటి విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు ఈ శిబిరాల్లో పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారన్నారు.రక్త పరీక్షలు,బోన్ డెన్సిటీ,కంటి పరీక్షలు మరియు ఈసీజీ వంటి వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు.కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న నిరుపేద రోగులకు 3 నెలలకు సరిపడా ఉచిత మందులను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. క్యాంపులలో తీవ్రమైన వ్యాధులు ఉన్నట్లు తేలిన రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వారికి తదుపరి మెరుగైన చికిత్స అందేలా ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలా వరకు సర్వీసెస్ స్ట్రీమ్ లైన్ చేయటం జరిగిందని పాత గవర్నమెంట్ హాస్పిటల్లో ని గైనకాలజిస్ట్ వార్డును ఈ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు.త్వరలోనే బ్లడ్ బ్యాంకు,మార్చురీ మార్చటం జరుగుతుందని తెలియజేశారు.పాత గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంతంలో గుంటూరులో జిజిహెచ్ లో నిర్మించిన ఎం సి హెచ్ బ్లాక్ ను నిర్మించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఈ గవర్నమెంట్ హాస్పిటల్ కు ఓపి ఎక్కువగా ఉంటుందని వైద్యం కొరకు ఎన్నో గ్రామాల నుండి ప్రజలు ఇక్కడకి వస్తున్నారని పి హెచ్ సి లు ఉన్నా కూడా వస్తున్నట్లు తెలియజేశారు. గ్రామీణ, గిరిజన మరియు మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా స్థానిక వాలంటీర్లు మరియు ఆశా కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట పల్నాడు ముఖద్వారంలో మెడికల్ క్యాంపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని



అన్నారు.డాక్టర్లు,నర్సులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొనగా దాదాపు 13 డిపార్ట్మెంట్లలో మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏరియా,జిల్లా ఆస్పత్రికి మంచి పేరు ఉందని డాక్టర్లు,నర్సులు,సెక్యూరిటీ సిబ్బంది బాగా పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ మెచ్చుకోవడం జరిగిందన్నారు.ఈ ఏరియా హాస్పిటల్ 75 సంవత్సరాల పూర్తి చేసుకుందని ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సుల తోటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్య శాఖ మంత్రి నారా.లోకేష్,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలోని ఖాళీలను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.హాస్పిటల్ సిబ్బంది అందరూ మీ సొంత హాస్పిటల్ గా భావించి పనిచేయాలని కోరారు.వచ్చే సంవత్సరం ఎం సి హెచ్ బ్లాక్ కూడా మంజూరు అవుతుందని దీని విషయమై కలెక్టర్ పరిశీలిస్తున్నారని తెలియజేశారు.పేద ప్రజలకు అండగా ఉండి వాళ్లకు సేవ చేసే భాగ్యం మీకు కలుగుతుందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సతీష్ బాబు మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపు మా హాస్పిటల్ ల్లో ఎంచుకున్నందుకు,మంచి సౌకర్యాలు కలుగజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అందరి చేత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని పరిరక్షించటం కోసం కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. ప్రత్యేక కృషితో అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ.8,60,789 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ప్రత్యేక కృషితో అమరావతి, పెదకూరపాడు మండలాలకు చెందిన 19 మంది బాధితులకు మొత్తం రూ.8,60,789 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రత్నమన్మోహన్, డిజిహెచ్ఎస్ ప్రసూన, ఆర్ఎంఓ ఏడుకొండలు, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి హనుమకుమార్,డాక్టర్లు, శాసనసభ్యులు భాష్యం మంగళవారం అన్నారు. నర్సులు,శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి లో జిల్లా స్థాయిలో టేబుల్ టెన్నిస్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఆటల పోటీలు ప్రారంభం






**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో టేబుల్ టెన్నిస్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాలలో బుదవారం దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించటం జరిగింది.ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి 40 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ బెంజిమెన్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ హనుమంతరావు,వ్యాయామ ఉపాధ్యాయులు బండ్ల ప్రసాద్, వేణుగోపాల్,సునీత, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రారంభించడం జరిగింది.ఈ పోటీలను పల్నాడు జిల్లా అడ్మిన్ సెక్రెటరీ షేక్ రషీదాభి మరియు స్వర్ణ రాజు,బాజీ వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో జరిగినవి .

# ఓబులేసనపల్లె పాఠశాలకు రూ.60,000 విలువ చేసే కంప్యూటర్ బహుకరణ



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా, దుర్గి మండలంలోని ఓబులేసనపల్లె పాఠశాలకు శ్రీ కోట సైదయ్య గారి జ్ఞాపకార్థం ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో శ్రీ శ్రీనివాస కెమికల్స్ మాచర్ల వారు ఓబులేసనపల్లె పాఠశాలకు రూ.60,000/- విలువ చేసే కంప్యూటర్ ను పాఠశాలకు బహూకరించారు. ఈ రోజు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో శ్రీ కోట హనుమంతరావు మరియు ఉన్నం రామచంద్రయ్య కంప్యూటర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఇండోఫిల్ కంపెనీ ప్రతినిధులు వై. విద్యాసాగర్,పి.అంజిరెడ్డి, ఓ.రాజశేఖర రెడ్డి యాస్ కె.అబ్దుల్ రహీమ్ లకు పాఠశాల సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలకు దాతృత్వం అందించడం అనేది సమాజ అభివృద్ధికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో సహాయపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

# దుర్గి మండలంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యేచే రూ.1.10 కోట్ల సీసీ రోడ్లకి శంకుస్థాపన.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా దుర్గి మండలం పరిధిలోని అడిగొప్పల గ్రామంలో బుధవారం పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా 20 లక్షల వ్యాయాయంతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మాచర్ల ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయ కల్పనకు కుటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గి మండలంలోని కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగ-3.0తో పల్లెల్లో అభివృద్ధి పరుగులు.

### కొచ్చర్లలో 20 లక్షలతో కల్వర్టులు,సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన జీవీ.
### వినుకొండ నియోజకవర్గంలో 15 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు:
### మద్యం కుంభకోణం పై సమాధానం చెప్పలేకే జగన్ మౌనం.-ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు.




**క్రైమ్ కౌంటర్ :వినుకొండ-** పల్లెపండుగ--3.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్,వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.పల్లెల అభివృద్ధే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా వినుకొండ నియోజకవర్గంలోని కొచ్చర్ల గ్రామంలో ?20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టులు,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.గ్రామాల్లో రహదారులు,కల్వర్టులు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల రాకపోకలతో పాటు రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

వినుకొండలో ?15 కోట్లతో రోడ్లకు మహా ప్రణాళిక సిద్ధం అయిందని అన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారి సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు ?10 కోట్లతో సీసీ రోడ్లు,మరో ?5 కోట్లతో కనెక్టివిటీ లేని గ్రామాలకు బీటీ రోడ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని జీవీ ఆంజనేయులు తెలిపారు. పల్లెపండుగ--1, 2 ద్వారా ప్రారంభమైన గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు పల్లెపండుగ--3.0తో మరింత వేగం పుంజుకున్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ పనులను క్షేత్రస్థాయిలోకి తీసుకువస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పల్లెపండుగలో చేపడుతున్న పనుల ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం లో జరిగిన మద్యం వ్యవహారానికి సంబంధించిన కోర్టు విచారణలో వెలుగులోకి వస్తున్న అంశాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.సాక్షుల వాంగ్మూలాలు,కోర్టు విచారణలో ప్రస్తావనకు వస్తున్న అంశాలపై సంబంధిత వ్యక్తులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కోర్టు విచారణలో ఉన్న ఆరోపణలు తుది నేర నిర్ధారణ కాదని ఎవరి బాధ్యత ఎంత అనేది న్యాయస్థానంలోనే తేలాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దర్యాప్తులో తప్పు చేసినట్లు న్యాయపరంగా నిర్ధారణ అయితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలీసులపై తప్పుడు కేసులు పెట్టి వారిని ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు జరిగితే సహించేది లేదని జీవీ ఆంజనేయులు హెచ్చరించారు.ఒక వ్యక్తి కనిపించకుండా పోయినట్లు పోలీసులు కొట్టినట్లు తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టే ప్రయత్నం జరిగిందన్న అంశంపై అందుబాటులో ఉన్న ఆధారాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలు బయటకు తీసి బాధ్యులు ఎవరైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.వర్షాభావ పరిస్థితులు,వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు నదుల అనుసంధాన ప్రాజెక్టులు కీలకమని జీవీ. ఆంజనేయులు అన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి--పెన్నా అనుసంధాన ప్రాజెక్టు ద్వారా కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనాలు కల్పించే లక్ష్యం ఉందని ప్రభుత్వ పత్రాల్లోనూ పేర్కొన్నారు. గోదావరి--పెన్నా అనుసంధానాన్ని ముందుకు తీసుకెళ్లి రైతులకు శాశ్వత నీటి భద్రత కల్పించాలని పేర్కొన్నారు.కొచ్చర్లలో ప్రారంభించిన ?20 లక్షల పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందన్నారు. పల్లెపండుగ--3.0తో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది"అని జీవీ.ఆంజనేయులు స్పష్టం చేశారు కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు శంకర శ్రీనివాసరావు,కూటమి నాయకులు,అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి పెద్దపీట.

### మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై కలెక్టర్ కృతికా శుక్లా సమీక్ష.

**క్రైమ్ కౌంటర్ : పిడుగురాళ్ల-** పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది.ఇందులో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.

సమావేశానికి పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కాలేజీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,మౌలిక వసతుల కల్పన,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

కాలేజీ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని,వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన వసతులను మెరుగుపరచడంతో పాటు వైద్య విద్యకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.కాలేజీ అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు




సూచించారు.

గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాలేజీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే పిడుగురాళ్లతో పాటు పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. సమావేశంలో మెడికల్ కాలేజీ అధికారులు, వైద్యులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొని అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

# భారత ప్రధాన ఎన్నికల అధికారి గ్యానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

## -పల్నాడు జిల్లా డిసిసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ డిమాండ్.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** -ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పల్నాడు జిల్లా డిసిసి ఆధ్వర్యంలో నరసరావుపేట లోని పల్నాడు జిల్లా డిసిసి కార్యాలయం వద్ద నుండి మల్లమ్మ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్,మహాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం భారత ఎన్నికల ప్రధాన అధికారి గ్యానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని నినాదాలు.కాంగ్రెస్ శ్రేణులతో కలసి భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.అనంతరం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారత ఎన్నికల ప్రధాన అధికారి గ్యానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా డిసిసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన ఓటు హక్కును కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఇప్పటికే దేశ వ్యాప్తంగా పదమూడు కోట్ల ఓట్లను తొలగించారని భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న ఈ పోరాటంలో కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడికి రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కు దక్కేంతవరకు కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని తేల్చిచెప్పారు.దేశంలో పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ ఓట్ల చోరీ జరుగుతోందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నేడు నిజమని తేలిపోయాయని అలెగ్జాండర్ సుధాకర్ స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ పేరుతో పదమూడు కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించిన తీరును స్వయంగా ఎన్నికల కమిషనర్లే అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు చిలకలూరిపేట రాదా కృష్ణ, రాష్ట్ర సేవాదళ్ ప్రెసిడెంట్ యలమందరెడ్డి,సత్తెనపల్లి ఇంచార్జి చంద్రపాల్,ఎస్ ఏం.భాష,భవాని వెంకటేష్, శ్రీరామిరెడ్డి,కరీమూన్,అనిల్, ఇమ్మానుయేలు,సత్యం, రవి కిషోర్,కొండలు, రహ్మాన్,భాషా పీర్ , సుభానీ,మోహనరావు జ్ఞనరాజ్ పాల్,తదితరులు వారు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

### స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఘన సన్మానం




**చీరాల, సెప్టెంబరు 30 (క్రైం కౌంటర్):** తోటవారిపాలెం స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం 'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, గ్రామ పారిశుద్ధ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను ఎవరూ తక్కువగా చూడకూడదని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు లేకపోతే పరిశుభ్రత లోపించి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రతిరోజూ ప్రజారోగ్యం కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామపంచాయతీ కార్యదర్శి మేడికొండ భారతి, జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు, పోసా హరిబాబు, స్వర్ణ గ్రామ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రేలంగి బర్తడే సందర్భంగా గణేష్ ఆధ్వర్యంలో అన్నదానం





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** ప్రముఖ తెలుగు లెజెండ్రీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు జన్మదిన సందర్భంగా ఆయన శిష్యుడు గణేష్ ఆధ్వర్యంలో పవిత్ర పుణ్యక్షేత్రం పల్నాడు జిల్లాలోని అమరావతి అమరేశ్వర దేవాలయం వద్ద ఉన్న యాచకులకు వందమందికి బుధవారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా యాచకులు మాట్లాడుతూ మా కడుపు నింపిన రేలంగి నరసింహారావు గారు శివయ్య ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంజ గంగారావు ఆధ్వర్యంలో రేలంగి బర్త్డే వేడుకలు




**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజక వర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆధ్వర్యంలో బెల్లంకొండ మండలం గ్రామం చంద్ర జుపాలెం గ్రామంలో ప్రముఖ తెలుగు లెజెండ్రీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రేలంగికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు గంగారావు. రేలంగి గారు దీర్ఘాయుష్షో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని గంగారావు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నరసింహారావు,ఏసు పదం, బ్రహ్మయ్య, గంగారావు ఫ్రెండ్స్ సర్కిల్, స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2".Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 282 ప్రకాశం, గురువారం 01- 10 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## 150 సంవత్సరాల చారిత్రక వేడుకలు ప్రారంభం



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,** 150 సంవత్సరాల చారిత్రక వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరములోని ఆనంద్ మినీ స్టేడియంలో జరుగుతున్న వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు , ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు , శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి.అహ్మద్ షరీఫ్ , ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు , తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అతిధిగా పాల్గొని . వెంకయ్య నాయుడు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నారు.అంతకుముందు ఒంగోలు చారిత్రక వైభవం, సంస్కృతి, అభివృద్ధికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను నేతలు తిలకించారు.

## విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ



**సింగరాయకొండ క్రైశీ కౌంటర్ ప్రతినిధి** ,ప్రకాశం జిల్లాస్థాయి రెజ్లింగ్ సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాకల లోని పాఠశాల ఆడిటోరియంశ్రీశీ బుధవారం జరిగాయి.ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వివిధ గవర్నమెంట్, ప్రవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో తమ నైపుణ్యాన్ని, ప్రతిభను ప్రదర్శిస్తూ పాల్గొన్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎం రాజ్యలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. ప్రసాదు, వివిధ పాఠశాలల పీడీ లు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు.

## ఆర్మీ హవల్దార్ కిషన్‌కు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఘన నివాళి



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....**అస్సాంలో రోడ్డు ప్రమాదంలో హవల్దార్ కువ్వారపు కిషన్ మృతి

ఈ నెల 27న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిషన్

స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో కిషన్ అంత్యక్రియలు

కిషన్ పార్థివదేహానికి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఘన నివాళి

అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఫంకజ్ కుమార్ మీనా

ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఆర్మీ, పోలీస్ అధికారులు హాజరు

కిషన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కలెక్టర్

కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా న్యాయం చేస్తామని కలెక్టర్ భరోసా

దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన కిషన్‌కు అధికారుల ఘన నివాళి........

## స్వచ్ఛత సామాజికబాధ్యత ఏఎస్ బ్రిజ్ భూషణ్






**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "స్వచ్ఛతా హీ సేవా--2026" కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిశీచారు. ఇందులో భాగంగా కందుకూరు--× వేలం కేంద్రం కార్యాలయ ప్రాంగణం లో స్వచ్ఛతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పొగాకు బోర్డు కార్యాలయ సిబ్బంది, పొగాకు కొనుగోలుదారులు పొగాకు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనినినాదాలు అవగాహన సందేశాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణాలు, వేలం కేంద్రం పరిసర ప్రాంతాలు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, వ్యర్థాల తొలగింపు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను సరైన విధంగా వేరు చేసి నిర్వహించడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు 26వ పొగాకు వేలశీ కేంద్రం నిర్వహణ అధికారి బ్రీజు భూషణ్ తెలిపారు. పొగాకు రైతులు సంబంధిత వర్గాల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన వ్యవసాయ క్షేత్రాలు పరిశుభ్రమైన వేలం కేంద్రాల దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛత అనేది కేవలం ఒక రోజు లేదా ఒక కార్యక్రమానికి పరిమితం కాకుండా నిరంతర సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన సమాజాన్నినిర్మించగలమని తెలిపారు.స్వచ్ఛత మన బాధ్యత -- పరిశుభ్రమైన పరిసరాలు మనందరి హక్కు" అనే సందేశంతో స్వచ్ఛతా హీ సేవా--2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అర్బన్ పీహెచ్ సీ డాక్టర్ పల్లవోలు కారుణ్య ఆధ్వర్యంలో సిబ్బంది రైతులు, బోర్డు సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. సపయి మిత్రులకు ఘన సన్మాన కార్యక్రమంనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సంతోష్, సిబ్బంది శరత్, శ్యామ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా 2026లో భాగంగా ఏపీఎఫ్-27లో వైద్య, నేత్ర పరీక్షల శిబిరం

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** స్వచ్ఛతా హి సేవా--2026 కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఏపీఎఫ్ నం.27 కార్యాలయ ప్రాంగణంలో వైద్య మరియు నేత్ర పరీక్షల శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎఫ్ నం.27 వేలం నిర్వహణాధికారి ఎ. శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పొగాకు బోర్డు సిబ్బంది, కంపెనీ కొనుగోలుదారులు, కంపెనీ క్లర్కులు, పొగాకు రైతులు, ముట్టా కార్మికులు, స్వీపర్లు మరియు ఇతర సిబ్బందికి వైద్య పరీక్షలు నేత్ర పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా స్వచ్ఛతలో అంతర్భాగమే అనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా వైద్యులు పాల్గొన్న వారికి కంటి ఆరోగ్యం, కంటి సంరక్షణ, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. కంటి చూపులో మార్పులు లేదా ఇతర సమస్యలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చని వివరించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆరోగ్య పథకం ద్వారా అర్హులైన వారికి ఉచితంగా నేత్ర పరీక్షలు, క్యాటరాక్ట్ తదితర కంటి సంబంధిత చికిత్సలు శస్త్రచికిత్సలు అందించే సదుపాయం ఉన్నట్లు వైద్యులు వివరించారు. ఈ పథకం ద్వారా సుమారు 100 మందికి సేవలు అందించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. "సర్వం నయనం ప్రధానం" అనే భావనతో ప్రతి ఒక్కరూ తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు.

సఫాయి మిత్రలకు ప్రత్యేక గౌరవం

స్వచ్ఛతా హి సేవా--2026లో భాగంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత గౌరవానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్వీపర్లు పారిశుధ్య కార్మికులను లి"సఫాయి మిత్రలు"లిగా గుర్తించి ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా సఫాయి మిత్రలు ప్రతిరోజూ అందిస్తున్న సేవలను అధికారులు అభినందించారు. పరిశుభ్రమైన కార్యాలయం, ఆరోగ్యకరమైన పని వాతావరణం స్వచ్ఛమైన సమాజం




నిర్మాణంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.స్వచ్ఛతతో పాటు ఆరోగ్యంపై అవగాహన

స్వచ్ఛత అనేది కేవలం కార్యాలయాలు, పరిసరాలను శుభ్రంగా ఉంచడమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, సురక్షితమైన పని వాతావరణం సామాజిక బాధ్యతతో ముడిపడి ఉందని అధికారులు తెలిపారు.

కార్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. "శుభ్రమైన పరిసరాలు -- ఆరోగ్యకరమైన జీవనం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛతా హి సేవా--2026లో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, పరిశుభ్రత మరియు సామాజిక బాధ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, పారిశుధ్య కార్మికుల సేవలకు గౌరవం కల్పించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు అధికారులు, సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు, కొనుగోలుదారులు, కంపెనీ క్లర్కులు, పొగాకు రైతులు, ముట్టా కార్మికులు, సఫాయి మిత్రలు ఇతర సిబ్బంది పాల్గొని వైద్య, నేత్ర పరీక్షలనుచేయించుకున్నారు.స్వచ్ఛత మన బాధ్యత -- ఆరోగ్యం మన సంపద -- సఫాయి మిత్రల సేవలకు గౌరవం -- అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ భారత్" అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## మాడ్గుల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మాడ్గుల :-**ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాడ్గుల మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలో వార్డు మెంబర్ తల్లి రాజమోని పెద్దులమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తదుపరి అవురుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ ని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలకొండ గ్రామంలో పర్యటించి ఇటీవల చనిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటుగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ . తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీల ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని



రాం రెడ్డి మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు వైభవానికి నాటి తీపి గుర్తులే సాక్ష్యం: 'ఒంగోలు ఉత్సవం'లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు ఒంగోలు





**మల్లికార్జున రావు వెంకయ్యానాయుడు** ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా స్థానిక మినీ స్టేడియంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న 'ఒంగోలు ఉత్సవం' కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగిస్తూ, ఒంగోలు నగరంతో తనకున్న సుదీర్ఘమైన, పేగుబంధం లాంటి ప్రత్యేక అనుబంధాన్ని ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు. ఒంగోలు చారిత్రక నేపథ్యాన్ని, పూర్వీకుల వైభవాన్ని భావితరాలకు అందించడానికి రేగొండ మల్లికార్జున రావు రచించిన ప్రత్యేక పుస్తకం ఎంతో ఆసక్తికరంగా ఉందని, ప్రజలందరూ దీనిని చదివి మన మూలాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

రాజకీయ జన్మనిచ్చిన గడ్డ – ధనబలం కాక గుణబలమే ముఖ్యం

తన రాజకీయ ప్రస్థానం 1977లో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచే ప్రారంభమైందని శ్రీ వెంకయ్యానాయుడు తెలిపారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఒక సాధారణ రైతు కుటుంబానికి చెందిన యువకుడిగా తనను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకుని ఆదరించారని గుర్తుచేసుకున్నారు. నాటి ఎన్నికల్లో ప్రజలే స్వచ్ఛందంగా తన వెంట నడిచి, జీపు యాత్రలో రూ. 200, రూ. 300 చొప్పున నిధులు ఇచ్చి ధన వర్షం కురిపించారని, ఆనాడు రూపాయి కూడా అవినీతికి తావులేకుండా రాజకీయాలు చేశానని చెప్పారు. నేటి రాజకీయాల్లో ధన ప్రభావం, కుల ప్రాంత భేదాలు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన... వ్యక్తిత్వం, సామర్థ్యం, నడవడిక ప్రాతిపదికగానే ప్రజలు తమ నాయకులను ఎన్నుకోవాలని హితవు పలికారు. నాటి సిద్ధాంత రాజకీయాలు, కష్టపడే మనస్తత్వమే తదనంతర కాలంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ, అద్వానీ లాంటి అగ్రనేతల మధ్య కూర్చుని పనిచేసే అవకాశాన్ని, దేశంలోనే రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిని అందించిందని పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ జైలు జీవితం -- లాయర్ కోటు నుంచి ప్రజా సేవకుడి వైపు

చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన తాను సాధారణ విద్యార్థి నాయకుడిగా ఎదిగానని వెంకయ్యానాయుడు తెలిపారు. తల్లి కోరిక మేరకు లాయర్ కావాలని కోర్సు పూర్తి చేసినప్పటికీ, జయప్రకాష్ నారాయణ సంపూర్ణ క్రాంతి ఉద్యమంలో పాల్గొనడం వల్ల ఎమర్జెన్సీ కాలంలో 17 నెలల 25 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇందిరా గాంధీ ఆనాడు జైల్లో పెట్టడం వల్లే తాను లాయర్ నల్లకోటు వదిలి, ప్రజాసేవకుడిగా తెల్ల చొక్కా, తెల్ల పంచె వేసుకుని నిత్యం ప్రజల్లో ఉండే భాగ్యం కలిగిందని చమత్కరించారు. ప్రజా జీవితంలో క్రమశిక్షణతో ఇష్టపడి కష్టపడి పనిచేస్తే ఏనాడూ నష్టం జరగదని, నేటి యువత ఈ లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఒంగోలు గిత్త జాతి పరిరక్షణ -- పల్లెల వికాసమే దేశ వికాసం

ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'ఒంగోలు గిత్త' జాతి విశిష్టతను, దాని పౌరుషాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. విదేశాల్లో మన జాతి పశువులను తీసుకెళ్లి కొత్త బ్రీడ్స్ తయారుచేస్తుంటే, మన మాతృభూమిలో వాటిని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. తాను కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా ఉన్నప్పుడు 'పల్లె పల్లెకు పక్కా రోడ్డు' ఉండాలని పట్టుబట్టి 'ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన'ను వాజ్‌పేయి ద్వారా ప్రారంభంపజేశానని వివరించారు. గ్రామానికి రోడ్డు లేకపోతే డాక్టర్, ట్రాక్టర్, అభివృద్ధి ఏదీ రావని, పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి పనిచేశానని తెలిపారు.

ప్రకృతి పరిరక్షణ -- సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి

ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను, పరిశుభ్రతను జీవన విధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. చెరువులు, కాలువలు, రోడ్ల ఆక్రమణలకు దూరంగా ఉండాలని కోరారు. సన్మానాలు, శాలువాలు కప్పడం కంటే ఆడంబరాలు తగ్గించి ప్రేమతో గౌరవించుకోవడం ముఖ్యమని సూచించారు. "ప్రకృతిని మనం ప్రేమిస్తే -- ప్రకృతి మనల్ని రక్షిస్తుంది" అనే సూత్రాన్ని పాటిస్తేనే సమాజం ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, కమిషనర్లు సమన్వయంతో పనిచేస్తే ఏ నగరమైనా ఊహించని రీతిలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. నేడు భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, ప్రపంచ ప్రసిద్ధ ఐటీ సంస్థలకు తెలుగువారే సీఈఓలుగా నాయకత్వం వహించడం మన నేల తెలివితేటలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ 150 ఏళ్ల చరిత్రతోపాటు రానున్న కాలంలో ఒంగోలు భవిష్యత్తును నిర్మించాలి. నగరాభివృద్ధి అంటే ఎత్తైన భవనాలు, రహదారులే కాదు, ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుధ్యం, గృహవసతి, ఆరోగ్యం, పౌర సదుపాయాలు అందించినపుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజల భాగస్వామ్యమే నగరాభివృద్ధికి అసలైన బలం. ఒంగోలు అభివృద్ధి ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి పై బాధ్యత ఉందన్నారు. స్వచ్ఛ భారత్, అమృత్ 2. 0, పీఎం గ్రామీన్ సడక్ ఆవాస్ యోజనతో పట్టణ జీవన ప్రమాణాల మెరుగుదలకు అవాకాశం ఏర్పడుతుందన్నారు. యువత విద్య, విజ్ఞానం, సాంకేతికతలో పోటీపడి రాణించడమే కాకుండా భాష, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సినవ అవసరం ఉందన్నారు. పర్యావరణం, ప్రజా ఆస్తులు, సామాజిక ఐక్యత ప్రతి పౌరుడి బాధ్యత. ఒకే రోజు భారీ సుమారు ఎనభై వేల గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసే పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టి ప్రపంచ రికార్డులో నమోదు చేయించడం అభినందనీయమన్నారు. ఒంగోలు అభివృద్ధికి సేవలందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, పౌరుల సేవలను విస్మరించ కూడదన్నారు. గత వైభవాన్ని గౌరవిస్తూ.. వర్తమాన బాధ్యతను నిర్వర్తిస్తూ.. భవిష్యత్తును సంకల్పంతో నిర్మించాలి.

ఒంగోలులో జల వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టాలి.

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, ఇళ్లు, మౌలిక వసతులు, అడవుల అభివృద్ధి వంటి అంశాల్లో ఎన్నో పరిమితులు ఉండేవని. ప్రస్తుతం అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒంగోలు నగరం అభివృద్ధి, సౌభాగ్యం, సాంస్కృతిక వైభవంతో శతాబ్దాల పాటు విరాజిల్లాలి అని ఆకాంక్షించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో ఒంగోలును 'వికసిత ఒంగోలు'గా తీర్చిదిద్దాలి తద్వారా వికసిత ఒంగోలు ద్వారా వికసిత ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేయాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ సాధనతో వికసిత భారత నిర్మాణానికి దోహదపడాలి ఇందుకోసం అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు.

రాజ్య సభ సభ్యులు బాష్యం రామ కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో పలు హోదాలు నిర్వర్తించి అనంతరం ఉపరాష్ట్రపతి గా విధులు నిర్వహించిన ముప్పవరపు వెంకయ్య నాయుడుఆదర్శనీయుదని కొనియాడారు. ఒంగోలుకు ఒక ప్రత్యేకమైన చరిత్ర, గుర్తింపు ఉన్నాయన్నారు. 1876 సెప్టెంబర్ 30 న ఒంగోలు మున్సిపాలిటీ గా ఉంటూ నేడు కార్పోరేషన్ గా ఏర్పతడటం ఒక చరిత్ర అని అన్నారు. ఒంగోలు జిల్లా ప్రతిబ కు కొదవలేదని, ఒంగోలు గిట్టకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు.

రాష్ట్ర ఇందన శాఖా మంత్రి గొట్టి పాటి రవికుమార్ మాట్లాడుతూ ఘన చరిత్ర ఒంగోలు సొంతమని, ఎంతో మంది పోరాట యోధులు, కవులు , ప్రముఖులు ఉన్నారన్నారు. ఒకప్పుడు నెల్లూరు జిల్లాలో ఒంగోలు భాగమని తదుపారు జిల్లా ఏర్పడి కార్పోరేషన్ స్థాయికి ఎదిగిందన్నారు. అద్దంకి రాజుల పాలనలో పలు శాసనాలలో ఒంగోలు ప్రస్తావన ఉందన్నారు. ఒకే రోజు చాల మొత్తంలో చెత్త సేకరణ ద్వారా ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకోవడం గొప్ప విషయమన్నారు. .యం.వెంకయ్య నాయుడు గొప్ప వ్యక్తీ, మంచి నేత,అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు.రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రిడోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ నూటా యాభైవ సంవత్సర సంబరాలు నిర్వహంచు కోవడం విసేశామన్నారు,. ఒంగోలులో పుట్టిఒంగోలు వాసిగా నేడు గవర్నర్ హోదాలో ఈ కార్యాక్రమానికి హాజరైన కంభం పాటి హరిబాబుకి అబినందనలను తెలియ చేస్తూ ఒంగోలు ఘనతను ప్రపంచానికి తెలియ చెప్పిన ఘనత స్థానిక శాసన సభ్యుడు దామచర్ల జనార్ధన్ అని కొనియాడారు. నూటా యాభై సంవత్సారాల గుర్తుగా ఒకే రోజు 150 మెడికల్ క్యాపులు నిర్వహించడం విసేశామన్నారు. ఒంగోలు విద్యా, విద్య రంగంలో విరాజిల్లుతున్నదన్నారు. శక్తి సామర్ధ్యాలకు ప్రతీక ఒంగోలు గిత్త అని అన్నారు,.ఒంగోలు మరింత ముందు పదంలో ఉండాలన్నారు.

పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ మాగుంట సుబ్బరీమి రెడ్డి ద్వారా రాజకీయాలలోకి రావడం జరిగిందన్నారు. ఈ రోజు వేడుకలు నిర్వహించు కోవడం గొప్ప విషయమన్నారు.అమృత్ 1.0 కార్యక్రమ ప్రదాత వెంకయ్యానాయుదని కొనియాడారు. కేంద్ర మత్రిగా అధిక సంఖ్యా తిడ్కో గృహాలను కటాయించారన్నారు, ఒంగోలు వాసి కంభం పాటి హరిబాబు అని కొనియాడారు. జిల్లా కలెక్టర్.పి.రాజాభాబు మాట్లాడుతూ ఒంగోలుకు బి.పి.సి.యల్,ఇండో సోల్ వంటి భారీ పరిశ్రమలు రానున్నాయని, తద్వారా ఉపాటి అవకాశాలు ఏర్పదతాయాన్నారు. అదే విధముగా కొత్తపట్నం హార్బర్, రిలియన్స్ వారి బయో గాస్ ప్లాంట్, రామాయ పట్నం పోర్టు ఏర్పాటు జరుగుతున్నాయన్నారు. ఒంగోలు మరో మెట్రోపాలిటన్ సిటిగా రూపాంతరం చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేసారు.

స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటి ఏర్పడి నూటా యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాజీ ఉప రాష్ట్ర పతి యం.వెంకయ్య నాయుడు పద్మ విభూషణ్ బిరుదు పొందారన్నారు. వారు కేంద్ర మంత్రిగా ఉన్న సమయములో టిడ్కో గృహాలను మంజూరు చేశారన్నారు. ఈ తరం వారికి తెలిసేలా 20 మంది ప్రాముఖల విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒంగోలు ఖ్యాతి ని దేశ విదేశాలకు తెలిసేలా గ్యాలక్సి గ్రానైట్ చేసిందన్నారు. ఆరు వేల టిడ్కో గృహాలు త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ తేజస్వి,పలువురు శాశన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విజయకుమార్,హర్షవర్ధన్ రాజు, పలువురు ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, మైనార్టీ వ్యవహారాలకు సలహాదారులు ఎం.ఏ. షరీఫ్.తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భాగా పలువురు ప్రముఖులను సత్కరించారు.తొలుత పలువురు విదార్ధినీ విద్యార్ధులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## సూరెడ్డి పెద్ద సుబ్బమ్మ మృతికి నివాళు లర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మార్కాపురం మండలం మిట్టమీదపల్లి గ్రామం నందు సురెడ్డి పెద్ద సుబ్బమ్మ(76)గారు అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ,పెద్ద సుబ్బమ్మ , పార్ధీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది....

## సుధాకర్ , సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....** మార్కాపురం పట్టణంలోని కొండారెడ్డి కాలని నందు నిర్వహించిన చింతగుంట్ల సుధాకర్ , సంస్మరణ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,సుధాకర్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సుధాకర్ , ప్రజలతో ఎంతో ఆత్మీయంగా మెలిగిన వ్యక్తిగా,అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నా రాంబాబు పేర్కొన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని దేవుడ్ని కోరుకున్న అన్నా రాంబాబు....



## ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలి -ఆర్టిసి ఈడి జగదీష్






**సింగరాయకొండ క్రైంకౌంటర్ ప్రతినిధి,** ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలని ఆర్టీసీ ఈడి జగదీష్ అన్నారు. స్థానిక బస్ స్టేషన్ ను బుధ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ స్టేషన్ కు ఆర్ ఓ ప్లాంట్ మంజూరు అయిందని చెప్పారు. స్టాల్స్, క్యాంటీన్, మురుగు దొడ్డిలను ఆయన పరిశీలించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలను ఆయన సందర్శించి పలు సూచనలను సలహాలను తెలియజేశారు. ఈడి జగదీష్ కు పూల బోకేని అందజేసి స్వాగతమును ఆర్ఎం లక్ష్మీనారాయణ, డిఎం రాపూరి శ్రీనివాసులు, సీఐ ప్రసాదు, తదితరులు పలికారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ .....మార్కాపురం జిల్లా.....**అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం
పేరుతో అర్హులైన ఓటర్లను తొలగించొద్దని డిమాండ్
పేరుతో మా ఓటును తొలగించకండి" అంటూ నినాదాలు
ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల డిమాండ్
ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి
అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని డిమాండ్
ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లపై స్పష్టత ఇవ్వాలని కోరిన అఖిలపక్షాలు
తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్
సీఈసీ జ్ఞానేష్ కుమార్ తక్షణం రాజీనామా చేయాలని అఖిలపక్షాల డిమాండ్
ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు: అఖిలపక్ష నాయకులు
అర్హులైన పౌరులు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్......

## మార్కాపురం డిఆర్ఓగా ఎం. శ్రీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్ లోని ఆమె ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ .....మార్కాపురం జిల్లా....** ఏలూరు డిఆర్ఓగా పనిచేస్తూ బదిలీపై మార్కాపురం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది, పలువురు తహసిల్దారులు ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ను నూతన డిఆర్ఓ మర్యాదపూర్వకంగా కలిశారు.....

## కేసులుంటాయి, పోతాయి..
## పెన్నానది నీళ్లు తాగి పుట్టినవాళ్లం
### తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..!



**తాడిపత్రి, సెప్టెంబర్ 30: క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్**కేసుల గురించి ఎప్పుడూ భయపడవద్దని, మనం పెన్నానది నీళ్లు తాగి పుట్టినవాళ్లమని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో స్థానిక ఎన్నికల సన్నాహకంలో భాగంగా నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో కేసులు ఉండటం సహజమని, అవి వస్తుంటాయి పోతుంటాయని ఆయన తేల్చిచెప్పారు. కష్టాలు, కేసులు వస్తేనే నాయకులుగా ఎదుగుతామని చెబుతూ.. తన కుమారుడు అస్మిత్ రెడ్డి సైతం జైలుకు వెళ్లొచ్చాకే మరింత గట్టిపడ్డాడని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కార్యకర్తలు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎల్ఆర్ఎస్‌ను నిరంతరం కొనసాగించాలి

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:**రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ విధానాన్ని నిరంతరం కొనసాగించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతంగి వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో మాదిరిగానే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కొనసాగించాలని కోరారు. ఎకరం, రెండు ఎకరాల లోపు ఉన్న భూములకు నాలా మార్పిడి ఆధారంగా ప్లాట్లకు నంబర్లు కేటాయించి రిజిస్ట్రేషన్లు చేసుకునేలా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని అన్నారు. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం రూ.10 వేల చొప్పున చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....** విజయవాడలోని దివ్యాంగుల కార్పొరేషన్ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ జి. నారాయణస్వామి మరియు డిప్యూటీ డైరెక్టర్ టి. రవీంద్ర ,ని కలిసి ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో న్యూరో సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. సామజాల. హరి పై దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా...
వివరాలలోకి వెళితే....
ప్రకాశం జిల్లా ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో న్యూరో సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. సామజాల. హరి వైద్య పరీక్షలకు వచ్చిన దివ్యాంగుల పట్ల అనుచితంగా ప్రవర్తించటం అతని సహాయకుడి చేత అడిగినంత ఇస్తే అర్హత లేకపోయినా సదరం సర్టిఫికెట్ మంజూరు చేయటం లేకపోతే రిజెక్ట్ చేయడం జరుగుతుంది పలువురు ఇప్పటికే ఫిర్యాదులు చేయటం దానిపై తేదీ. 01.10.2026 న విచారణ జరపాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఇప్పటికే ఏ.పీ. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. దివ్యాంగులను కసురుకోవటం గంటల పాటు నిరీక్షింప చేయటం అదేమని అడిగితే చెప్పుకోలేని విధంగా తిట్టటం ఇతని నైజం అంతటితో ఆగకుండా "మా అన్న తిరుపతి కలెక్టర్" అని బెదిరించటం జరుగుతుంది. ఏ.పీ. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 కమిషనర్ మరియు చైర్మన్ గారు పై విషయాలపై వెంటనే చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు పై విషయాలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఇండియన్ డిజేబుల్డ్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సతీష్ కలిసిన వారిలో ఉన్నారు...

## సుంకేసుల (గోగులదిన్నె కాలని)లో టీడీపి ఏకగ్రీవం



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా .....** మార్కాపురం మండలం సుంకేసుల (గోగులదిన్నె) కాలనీ లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, మరియు మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ గా భూతపాటి బాబు మరియు వైస్ చైర్మన్ గా జడి ఏసేబు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిడిపి మద్దతుదారులు ఏకాగ్రీవంగా చైర్మన్ పదవులకు ఎంపికకు కృషి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ లకు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నూతనంగా ఎన్నికైన చైర్మన్ లకు శాలువా కప్పి వారిని అభినందించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడంలో, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంలో, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత పెంచడంలో ఎస్ఎంసి సభ్యులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, టీడీపి నాయకులు భూతపాటి సామేలు, భూతపాటి చిన్నామోషే, భూతపాటి గురవయ్య, కాకర్ల కాలేబు, కాకర్ల మార్క్, కాకర్ల చిన్ని పూర్ణకంటి రవి టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ -వైద్య పరీక్షలు సన్మానం



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,**పొదిలి, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పొదిలి పొగాకు బోర్డు కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పొదిలి పొగాకు బోర్డు లిలివేలం నిర్వహణాధికారి కె. రాజా గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బోర్డు కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు శరత్ చంద్రలిలి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. విధుల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం లిలిబోర్డు కార్యాలయ పరిసరాలను శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని వేలం నిర్వహణాధికారి శ్రీ కె. రాజా గోపాల్ సన్మానించి, వారి సేవలను అభినందించడం జరిగింది. స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన కార్యాలయ వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ్య సిబ్బంది సేవలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ద్వారా కార్యాలయ పరిసరాల పరిశుభ్రతతో పాటు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో లిఅకౌంట్స్ అధికారి నాగమణి, ఫీల్డ్ ఆఫీసర్ బసవరాజు, ఎల్.డి.సి. రామ్మోహన్ రావు, వైద్యులు శరత్ చంద్రలి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం::: బైరెడ్డి, దారపనేని





**పామూరు, సెప్టెంబర్ 30, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)**కనిగిరి శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత, నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహాయ సహకారాలతో పామూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వయా తూర్పు కోడిగుడ్లపాడు నుండి జంగాలపల్లి వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినారు. ఈ సందర్భంగా బైరెడ్డి దారపనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారులను సస్యశ్యామలం చేస్తున్న ఘనత మన ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. బుధవారం తారు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో రాజ గారు,ఐజు ప్రకాష్ రెడ్డి గారు,రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, దారపనేని చంద్రశేఖర్, దారపనేని రాజేంద్రప్రసాద్, తిరివీధి జనార్దన్ రావు,మిరియం సుబ్బరాయుడు, కాంట్రాక్టర్ గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సస్టైనబుల్ ఎనర్జీపై స్టూడెంట్స్ ఇన్నోవేటివ్ ఐడియాస్‌కు వేదిక

## ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లో ఆకట్టుకున్న పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) ఈఈఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో "ఇన్నోవేషన్స్ ఇన్ సస్టైనబుల్ ఎనర్జీ" థీమ్‌పై నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ విద్యార్థుల ఇన్నోవేషన్, టెక్నికల్ నాలెడ్జ్, క్రియేటివ్ థింకింగ్కు వేదికగా నిలిచింది.

కళాశాల చైర్మన్ అండ్ కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ తన సందేశంలో విద్యార్థులు ఇన్నోవేషన్, రిసెర్చ్ కల్చర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్పై దృష్టి సారించి సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్, ఎంబీఏ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. కె. పావని ప్రారంభించారు.

మొత్తం 17 టీమ్స్ పాల్గొని సస్టైనబుల్ ఎనర్జీకు సంబంధించిన వినూత్న పోస్టర్లను ప్రదర్శించాయి. బెస్ట్ పోస్టర్ విభాగంలో 2 టీమ్స్, బెస్ట్ ఇన్నోవేటివ్ పోస్టర్ ఐడియా విభాగంలో 1 టీమ్, బెస్ట్ పోస్టర్ డిజైన్ విభాగంలో 3 టీమ్స్ విజేతలుగా నిలిచి మొత్తం 6 టీమ్స్ బహుమతులు అందుకున్నాయి.

పోస్టర్లను ఈఈఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ ఎస్.ఎన్. మీరవలి, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. షేక్ సూరియా షిహాబ్ మూల్యాంకనం చేసి విజేతలను ఎంపిక చేశారు.

కార్యక్రమానికి ఈఈఈ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.ఎం. రూప మాస్టర్ ఆఫ్ సెరిమొనీస్ (ఎంసీ)గా వ్యవహరించారు.

కార్యక్రమ నిర్వహణలో డా. షేక్ ఆరిఫ్, ఎం. నిఖిల్, ఐ. శ్రీదేవి, బాగాష్, శ్రీనివాసులు ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఈఈఈ డిపార్ట్‌మెంట్ హెడ్ డా. షేక్ మీరా షరీఫ్ మాట్లాడుతూ, ఇటువంటి టెక్నికల్ కాంపిటీషన్స్ విద్యార్థుల్లో క్రియేటివిటీ, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్ను పెంపొందించి భవిష్యత్ ఇంజినీర్లుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ఈఈఈ ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్స్ అందరికీ ఆయన కృతజ్ఞతలనుతెలిపారు.

# సేవా సంకల్ప బైక్ యాత్ర ప్రారంభం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి** భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న లిసేవా సంకల్ప్ అభియాన్‌లి కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు లితిరుపతి నుంచి వారణాసి వరకు చేపట్టిన సేవా సంకల్ప్ బైక్ యాత్రలిను తిరుపతి అలిపిరి వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కలిసి బుధవారం ప్రారంభించారు దేశ సేవకు అంకితమైన ఈ యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. సేవ, సంకల్పం, దేశభక్తి స్ఫూర్తితో సాగుతున్న ఈ బైక్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాననీ పేర్కొన్నారు..

# చిన్నారులు ఆరోగ్యమే లక్ష్యం- జాయింట్ కలెక్టర్ సుయశ్ కుమార్



**పెద్దవడుగూరు, సెప్టెంబర్ 30 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** చిన్నారుల భవిష్యత్ కు అంగన్వాడీ కేంద్రం తొలిమెట్టు లాంటిదని ట్రైనీ జాయింట్ కలెక్టర్ సుయశ్ కుమార్ అన్నారు.ఆయన బుధవారం మండలకేంద్రమైన పెద్దవడుగూరు లో జరిగిన అంగన్వాడి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడి కేంద్రం నిర్వహణ , లబ్ధిదారులకు అందించాల్సిన సేవలు,విధినిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలపై వివరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న , తాసిల్దార్ ఉషారాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం అంటే కేవలం పిల్లలకు భోజనం పెట్టే ప్రదేశంకాదు. అది ఒక చిన్నారి జీవితానికి తొలి పాఠశాల, తొలి పోషకాహార కేంద్రం, తొలి ఆరోగ్య పర్యవేక్షణ కేంద్రం. ఒక చిన్నారి జీవితంలో తొలి ఆరు సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. ఈ వయసులో పిల్లలకు సరైన ఆహారం, ఆరోగ్య సంరక్షణ, ఆటల ద్వారా అభ్యాసం, పరిశుభ్రమైన వాతావరణం, ప్రేమతో కూడిన సంరక్షణ అందితే వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుంది.అందుకోసం టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. అంగన్వాడీ టీచర్లు కేవలం చిన్నారులకు ప్రాథమిక విద్య అందించడం మాత్రమే కాకుండా, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం గమనించడం, పోషకాహారం అందేలా చూడటం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం వంటి అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తున్నారని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ ఆయాలు కేంద్రాల పరిశుభ్రత, చిన్నారుల సంరక్షణ, భోజన ఏర్పాట్లు తదితర కార్యక్రమాల్లో టీచర్లకు సహకరిస్తూ అంగన్వాడీ వ్యవస్థలో కీలకమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు సూపర్వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్పీ ,ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు




**క్రైమ్ కౌంటర్ న్యూస్...... మార్కాపురం జిల్లా.....** మార్కాపురం పట్టణంలో ని ఎస్పీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ,ని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన ఎస్పీ ,కి శుభాకాంక్షలు తెలియజేసి,మార్కాపురం జిల్లాలో శాంతిభద్రతలు,ప్రజా సమస్యలు తదితర అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు....

# కలెక్టర్ల సమావేశము




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ద్వారా చిత్తూరు, తిరుపతి, నెల్లూరు మూడు జిల్లాల సమగ్ర అభివృద్ధికి బాటలను వేసేందుకు కలెక్టర్ల సమావేశం జరిగింది. ఉమ్మడి మౌలిక వసతులు, మెగా ప్రాజెక్టులు, మ్యానుఫ్యాక్చరింగ్--సర్వీస్ రంగాల అభివృద్ధితో పెట్టుబడులు, ఉ పాధి అవకాశాలు పెంచి ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యం అని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కుప్పం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్. స్టేక్‌హోల్డర్ల సూచనలతో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు.

# మల్కాపురం గుట్టల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

### కుళ్లిపోయిన స్థితిలో సుమారు 50–60 ఏళ్ల వృద్ధుడి శవం

### ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని చౌటుప్పల్ ఇన్ స్పెక్టర్ విజ్ఞప్తి



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:**చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపురం ఆర్‌టీవో కార్యాలయం పక్కన ఉన్న గుట్టల ప్రాంతంలో గుర్తుతెలియని ఒక వ్యక్తి (సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు) మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు.

బుధవారం గుట్టల వైపు వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గమనించి చౌటుప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శవం పూర్తిగా డీకంపోజ్ (కుళ్లిపోయిన) స్థితిలో ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సదరు వ్యక్తి మృతికి గల కారణాలు, అతని వివరాలను తెలుసుకునేందుకు దర్యాప్తు తీవ్రతరం చేశామని చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ కుమార్ తెలిపారు. ఈ వ్యక్తి ఆచూకీ, గుర్తింపు లేదా ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లోగానీ, పోలీసు అధికారులనుగానీ సంప్రదించాలని ఆయన కోరారు.

# వైఎస్ జగన్ తో డాక్టర్ దద్దాల భేటీ



**పామూరు, సెప్టెంబర్ 30, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)**వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని బుధవారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలు మరియు ఐడి కార్డుల పంపిణీ,పార్టీ బలోపేతానికి సంబంధించి పలు కీలక అంశాల గురించి వైయస్ జగన్ తో ఆయన చర్చించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో 135 పంచాయతీలు, 6 జెడ్పీటీసీలు,75 ఎంపీటీసీలు,మున్సిపాలిటీ 32 వార్డులలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ప్రత్యర్థులకు దీటుగా బలమైన అభ్యర్థులను బరిలో దించాలని,గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని,అన్ని విధాలుగా పార్టీ, నేను అండగా నిలపడతామని వైయస్ జగన్ గారు భరోసా ఇచ్చినట్లు ఒక ప్రకటనలో దద్దాల నారాయణ యాదవ్ గారు తెలిపారు..

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 295 క్రిష్ణా గురువారం 01- 10 - 2026 పేజీలు : 4 వెల. 2







# జర్నలిస్ట్ లకు గుడ్ న్యూస్



**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాల కేసులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పునరుద్ధరించిన కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనుంది. జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాలకు సంబంధించిన కేసులను పరిశీలించి, సంబంధిత అంశాల్లో చర్యలకు దోహదపడేలా కమిటీ వ్యవహరించనుంది. కమిటీకి హోంమంత్రి చైర్మన్‌గా, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ప్రిన్సిపల్ సెక్రటరీ, సాధారణ పరిపాలన శాఖ (ఐఅండ్‌పీఆర్) ఎక్స్-ఆఫీషియో సెక్రటరీ, ఐజీపీ (లా అండ్ ఆర్డర్) సభ్యులుగా ఉంటారు. గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో పాటు పెద్ద దినపత్రికలు, పీరియాడికల్స్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి, చిన్న, మధ్య తరహా దినపత్రికల సంఘం ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం ప్రతినిధి, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి కమిటీలో సభ్యులుగా ఉంటారు. సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి మరో సభ్యుడిని కో-ఆప్ట్ చేసే అధికారం కూడా డైరెక్టర్ ఐఅండ్‌పీఆర్‌కు కల్పించారు. జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాలకు సంబంధించిన ఫిర్యాదులు, కేసులను కమిటీ పరిశీలించడంతో పాటు సంబంధిత అంశాలపై అవసరమైన చర్యలకు దోహదపడేలా వ్యవహరించనుంది.

# అమ్మవారిని దర్శించండి..

## - దసరా మహోత్సవాలకు గవర్నర్ కు ప్రత్యేక ఆహ్వానం



**ఇంద్రకీలాద్రి, క్రైం కౌంటర్ అసోసియేట్ ఇంటర్ (జి.రమేష్)** భక్తి పారవశ్యంతో ఇంద్రకీలాద్రి కొండపై కొలువైన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో జరిగే శ్రీ పరాభవ నామ సంవత్సర దసరా మహోత్సవాలకు రావాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు దేవస్థానం అధికారులు దేవాదాయ శాఖ అధికారులు ఆహ్వానం పలికారు. అమ్మవారి దివ్య దర్శనం చేసుకుని, దసరా మహోత్సవ వైభవాన్ని తిలకించి తరించేందుకు తరలిరావాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను బుధవారం మధ్యాహ్నం కలిసి దసరా మహోత్సవాల ఉత్సవ ఆహ్వానపత్రికను అందజేశారు. దేవాదాయశాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్, దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. శీనా నాయక్, స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య తదితరులు గవర్నర్‌ను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఇంద్రకీలాద్రిపై అమ్మవారి సన్నిధిలో జరిగే దసరా ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో, భక్తిభావంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అమ్మవారి అలంకార దర్శనాలను తిలకించి, దుర్గమ్మ కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని భక్తులకు పిలుపునిచ్చారు.

# రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35

## - ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ - మంత్రి నాదెండ్ల

**విజయవాడ, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్ (జి.రమేష్)**ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇవాళ విజయవాడలోని ఏఐసీసీ కాలనీ రైతు బజార్‌లో ఉల్లిపాయల పంపిణీని మంత్రి ప్రారంభించారు. ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండు కిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

**బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు**

కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై



అందించేలా ఏర్పాట్లు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్

## - సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న అనిల్‌చంద్ర పునీత

## - ప్రత్యేక పూజలు



**ఇంద్రకీలాద్రి, క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్** విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానంలోని శ్రీ కనకదుర్గమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునీత బుధవారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం దుర్గగుడి పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అనిల్‌చంద్ర పునీతకు అందజేశారు.

# సేవల స్ఫూర్తి చిరస్మరణీయం

## గుద్దంటి శ్రీనివాస ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ





**చీరాల, సెప్టెంబరు 30 (క్రైమ్ కౌంటర్):** సర్వమిత్ర వ్యాయామ సంఘం, పేరాల మాజీ వెయిట్‌లిఫ్టింగ్ కోచ్, రిటైర్డ్ డీఎస్‌డీఓ గుద్దంటి శ్రీనివాస ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అక్టోబరు 1న సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పేరాలలోని సర్వమిత్ర వ్యాయామ సంఘం ఆవరణలో గురువారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వైకుంఠ సమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.

చీరాల ప్రాంతంలో క్రీడా రంగానికి శ్రీనివాస ప్రసాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. సర్వమిత్ర వ్యాయామ సంఘం ద్వారా ఎంతోమంది విద్యార్థులకు వ్యాయామం, వెయిట్‌లిఫ్టింగ్‌లో శిక్షణ అందించి, వారిని క్రీడల్లో రాణించేలా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. ఆయన శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించే స్థాయికి ఎదగడంలో శ్రీనివాస ప్రసాద్ కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. చీరాల ప్రాంతంలో సర్వమిత్ర వ్యాయామ సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకమన్నారు.

శ్రీనివాస ప్రసాద్ వారసత్వాన్ని ఆయన కుమారులు కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు ఇద్దరు కుమారులు గుద్దంటి వెంకట పున్నారావు, గుద్దంటి భాను బాలాజీ ఉన్నారు. పెద్ద కుమారుడు డాక్టర్ గుద్దంటి వెంకట పున్నారావు, ఆయన సతీమణి డాక్టర్ రాధిక పున్నారావు వైద్యరంగంలో సేవలందిస్తున్నారు. చీరాలలో సాయి శ్రీజ హాస్పిటల్స్‌ను స్థాపించి గర్భిణులు, సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు.

తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని కుమారులు తెలిపారు. శ్రీనివాస ప్రసాద్ భౌతికంగా తమ మధ్య లేకపోయినా, ఆయన అందించిన క్రీడా శిక్షణ, చేసిన సేవలు, తీర్చిదిద్దిన విద్యార్థుల రూపంలో ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న సంస్మరణ సభకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, క్రీడాభిమానులు, ఆయన శిష్యులు హాజరై శ్రీనివాస ప్రసాద్‌కు ఘన నివాళులర్పించాలని కుటుంబ సభ్యులు కోరారు.

కార్యక్రమంలో: కుమారులు గుద్దంటి వెంకట పున్నారావు, గుద్దంటి భాను బాలాజీతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు.

# ఓల్డ్ టౌన్ లయన్స్ విజయం



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల** పల్నాడు జిల్లా,మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ (ఎంఎంపీఎల్)లో భాగంగా బుధవారం జరిగిన తొలి టీ20 క్రికెట్ మ్యాచ్‌లో ఓల్డ్ టౌన్ లయన్స్ జట్టు ఐదు పరుగుల తేడాతో వెల్దుర్తి వారియర్స్‌పై విజయం సాధించింది.టాస్ గెలిచిన వెల్దుర్తి వారియర్స్ జట్టు తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది.బ్యాటింగ్‌కు దిగిన ఓల్డ్ టౌన్ లయన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది.అనంతరం 152 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన వెల్దుర్తి వారియర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 146 పరుగులకే పరిమితమైంది.దీంతో ఓల్డ్ టౌన్ లయన్స్ ఐదు పరుగుల తేడాతో గెలుపొందింది.బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచిన ఎర్రబోయినికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మాచర్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జలీల్ చేతుల మీదుగా ఆయనకు బహుమతిని అందజేశారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు.

## రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి.

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ లోకనాథం.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట :** రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నరసరావుపేట ట్రాఫిక్ సీఐ.సిహెచ్.లోకనాథం సూచించారు.పల్నాడు జిల్లాఎస్పీ జగదీష్ అదహల్లి ఆదేశాల మేరకు నరసరావుపేట ఎన్జీవోస్ కాలనీలోని టైనీటాట్స్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ లోకనాథం మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,సీటు బెల్ట్ ధరించకపోవడం,డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి నిర్లక్ష్య చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు.

విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించాలని సూచించారు.ఓవర్‌స్పీడ్, మద్యం సేవించి వాహనం నడపడం,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ట్రాఫిక్ చిహ్నాలు, వాటి ప్రాధాన్యతను వివరించారు.

వాహనదారులు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా అరికట్టగలమన్నారు.



మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని,పిల్లలపై ఉన్న మమకారంతో తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదని సీఐ లోకనాథం స్పష్టం చేశారు.పిల్లలు తమ తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలంటే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి తమ కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు.

పల్నాడు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత,ఆటో,ట్యాక్సీ,లారీ డ్రైవర్లు,ద్విచక్ర వాహనదారులకు నిరంతరం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ను కలిసిన విజయ్ కుమార్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ఇటీవల పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ జగదీష్ అదహల్లి నీ మర్యాదపూర్వకంగా కలిశారు లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్. పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.జగదీష్ అదహల్లిని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ బుధవారం మధ్యాహ్నం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్ప మొక్కను అందజేసి “పల్నాడు జిల్లాకు స్వాగతం” అంటూ ఎస్పీ ని జొన్నలగడ్డ పలకరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం ప్రజా సమస్యలు, న్యాయపరమైన అంశాలపై పోలీసు శాఖకు మా వంతుగా సహకరిస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రవి కుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే పర్యటన జయప్రదం చేద్దాం బ్రహ్మయ్య



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** నేడు పెదకూరపాడు గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా మండలం నుండి తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ముఖ్యంగా మండలంలోని ముఖ్య నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, గ్రామపార్టీ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు.

## అంటరానితనం,కుల వ్యవక్షను నిర్మూలించుటయే పౌరహక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం-డాక్టర్ కుక్కమూడి ప్రసాద్






**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,దుర్గి మండలం ముటుకూరు గ్రామం ఎస్సీ కాలనీలో దుర్గి తహశీల్దార్ ఆదేశాల దుర్గి సీనియర్ అసిస్టెంట్ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షతన బుదవారం జరిగిన సమావేశంలో అంటరానితనం,కుల వివక్షను నిర్మూలించుటయే పౌర హక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.

కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన పౌర హక్కుల పై చట్టాలపై ప్రతి ఒక్కరు ఒక్కరు అవగాహన పెంచుకొని ఆత్మగౌరవంతో జీవించాలని,పౌర హక్కుల పై చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ముటుకూరు వీఆర్వో గోపాల్ రెడ్డి మాట్లాడుతూ హక్కులతో పాటు ప్రతి మనిషి బాధ్యతగా కలిగి ఉండాలని సామాజిక స్పృహ కలిగి ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ముటుకూరు ఏ ఈ ఎల్ సి పాస్టర్ కటికల యేసుదానం పౌరుహక్కులపై మాట్లాడారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సీ కాలనీ ప్రజలు డ్రైనేజీ వీధిలైట్లు సిసి రోడ్లు పలు సమస్యలను సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా వారు నోట్ చేసుకొని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఎస్సీ కాలనీ ప్రజలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం



**వేటపాలెం, సెప్టెంబరు 30 (క్రైమ్ కౌంటర్):** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా వేటపాలెం ప్రాజెక్టు పరిధిలోని ఏ-సెక్టార్ కుమ్మరిపాలెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్వాడీ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి శ్రీమతి ఝాన్సీ ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ ఉత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పాల్గొని అంగన్వాడీ కేంద్రాల ద్వారా తమకు, తమ పిల్లలకు అందుతున్న సేవలు, వాటి వల్ల కలిగిన ప్రయోజనాలపై తమ అనుభవాలను వివరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్త జి. రాధికను తల్లులు, సీడీపీఓ ఝాన్సీ, సూపర్‌వైజర్ గ్లోరీ తబిత సన్మానించారు. అనంతరం 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం ఉద్దేశం, పోషకాహారం ప్రాధాన్యత, చిన్నారులు మరియు మహిళల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు పోలీసులు అప్రమత్తం.

### సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

### పంచాయతీ ఎన్నికల బందోబస్తుకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలి: ఎస్పీ జగదీష్ ఆదహల్లి.

**క్రైమ్ కౌంటర్ : నకరికల్లు** రాబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహల్లి పోలీసు అధికారులను ఆదేశించారు.బుధవారం నకరికల్లు పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించిన ఎస్పీ.. నకరికల్లు పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, అక్కడి పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులపై ఎస్సై సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.సమస్యాత్మక గ్రామాలను గుర్తించి,వాటిపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు.ఎన్నికల బందోబస్తుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడేందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదాలు జరిగే



ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో సత్తెనపల్లి రూరల్ సీఐ రవికిరణ్, నకరికల్లు ఎస్సై సతీష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ వి ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా బానోతు నరసింహా నాయక్



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:** లంబాడి విద్యార్థి సేన పెన్‌పహాడ్ మండల నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిజన తండాకు చెందిన చైతన్యవంతమైన యువ నాయకుడు బానోతు నరసింహా నాయక్ నియమితులయ్యారు. బుధవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్ నేతృత్వంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించి, నరసింహా నాయక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బానోతు నరసింహా నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన లంబాడి విద్యార్థి సేన నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న హాస్టల్ వసతులు, స్కాలర్‌షిప్‌లు, విద్యా రంగంలోని ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం లంబాడి విద్యార్థి సేన ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తానని ఉద్ఘాటించారు. లంబాడి జాతి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, గిరిజన బిడ్డలకు ఎక్కడ అన్యాయం జరిగినా తానున్నానంటూ ముందుండి బాధితుల తరఫున గళం విప్పుతానని భరోసా ఇచ్చారు.

## దుర్గి పాఠశాల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు




క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా దుర్గిలో పాఠశాల అభివృద్ధి విద్యార్థుల విద్య ప్రమాణాల మెరుగుదలకు కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు కమిటీ మెంబర్ కన్వీనర్ గా హెచ్ఎం సిహెచ్ వి హనుమంతరావు ను నియమించారు.టీచర్ మెంబర్లుగా ఎస్ ఏ, ఏ.రమేష్(పిఎస్),ఎస్ఎ జి. అనంతరామయ్యల(ఇంగ్లీష్)ను ఎంపిక చేశారు.పాఠశాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తామని కమిటి సభ్యులు తెలిపారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన వజ్రాల శ్రీనివాసరెడ్డి



(బెల్లంకొండ:)( క్రైమ్ కౌంటర్) (నాయక్ )వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పల్నాడు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డిని వైఎస్ జగన్ ప్రత్యేకంగా అభినందించి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వజ్రాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తనను అధినేత వద్దకు తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు దొడ్డ అంజి రెడ్డికి, తనకు ఎల్లవేళలా మార్గదర్శకం వహిస్తున్న పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావుకు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, యువతను చైతన్యపరచడానికి వారి నాయకత్వంలో పల్నాడు జిల్లాలో నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

## బుల్లెట్ రైలు సాధన దీక్షకు మాల మహానాడు మద్దతు



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30: సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తెలంగాణ మాల మహానాడు మద్దతు తెలిపింది. బుధవారం నాటికి దీక్ష 48వ రోజుకు చేరుకోగా, మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలిపారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు మార్గం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌కు మద్దతుగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు కమిటీ అధ్యక్షుడు, జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి తల్లమళ్ల హస్సేన్, రాష్ట్ర నాయకుడు మేక వెంకన్న, న్యాయవాది ఏడిండ్ల అశోక్, పెరుమాళ్ల రాజారావు, జేఏసీ నాయకులు కట్ల మురళి, కట్ట సైదులు, చందా దాసు, దాసరి దేవయ్య, గాజుల నర్సయ్య తదితరులు గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.పాల్గొన్నారు.

# పల్లె పండుగతో నిధులు ప్రవాహం..!

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు..!





క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి: కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో పల్లెపండుగ కార్యక్రమం ద్వారా వేల కోట్ల నిధులతో రాష్ట్రంలోని గ్రామీణ మౌలిక వసతుల కల్పన జరుగుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ -- గ్రామీణ'పథకం నిధులు ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా మౌళిక వసతుల కల్పన, మిని గోకుల షెడ్లు వంటి నిర్మాణాలకు రూ.10 కోట్ల మంజూరు కాగా. బుధవారం కారంపూడి,దుర్గి మండలాల్లో పర్యటించి,పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.ముందుగా కారంపూడి బీసీ కాలనీలో రూ. 23 లక్షలు,దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో రూ.20 లక్షలు, మండల పరిధిలోని ఓబులేసునిపల్లె గ్రామంలో రూ.40 లక్షలు,రూ.2 లక్షలు విలువ చేసే మిని గోకులం షెడ్,దుర్గి మండల కేంద్రంలో రూ.47 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి,శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం దుర్గి ఇందిరమ్మ కాలనీ రూ.50 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీనివాసరెడ్డి,ప్రసాదరావు, పంచాయతీరాజ్ ఏఈ సత్యానారాయణ, కూటమి పార్టీల నాయకులు నాయకులు పంగులూరు అంజయ్య,పంగులూరి పుల్లయ్య,బొల్నేడి శ్రీనివాసరావు, మునుగోటి సత్యనారాయణ,లింగా బ్రహ్మయ్య, సీతారామాంజనేయులు,గోళ్ల సురేష్ యాదవ్, బాలకృష్ణ,తండా మస్తాన్ వలి,యాగంటి నరేష్, ఉన్నం మహేష్,గోపాల్, సింగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్స్ ఇండియా మిషన్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి క్రాంతి నరేష్

చీరాల, సెప్టెంబర్ 30 (క్రైం కౌంటర్): అంబేద్కర్స్ ఇండియా మిషన్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాపట్ల జిల్లా చీరాల మండలంలోని పూరూపాలెం గ్రామానికి చెందిన దేవరపల్లి క్రాంతి నరేష్ నియమితులయ్యారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, దళిత బహుజన సమాజ ఆశాజ్యోతి పి.వి. సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ సందర్భంగా క్రాంతి నరేష్ వ్యవస్థాపక అధ్యక్షులకు పివి.సునీల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి రమేష్ నాయుడు, బాపట్ల జిల్లా అధ్యక్షులు జోషికాంత్ జల్లి సూచనల మేరకు దేవరపల్లి క్రాంతి నరేష్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనతో పాటు దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్స్ ఇండియా మిషన్ నిరంతరం పనిచేస్తోందని సంస్థ నాయకులు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవరపల్లి క్రాంతి నరేష్ సంస్థ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు బాపట్ల జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అంబేద్కర్స్ ఇండియా మిషన్ నాయకులు, కార్యకర్తలు నూతన జిల్లా ప్రధాన కార్యదర్శికి సంపూర్ణ సహకారం అందించాలని సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకి హరికృష్ణ కోరారు. నూతన బాధ్యతల్లో దేవరపల్లి క్రాంతి నరేష్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.సంస్థ సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యాలతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.



జై భీమ్ నినాదంతో అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బస్సులు, లారీ లు తిరిగే లా మలుపు ను వెడల్పు చెయ్యండి

## తారు రోడ్ వేసిన వేసినా భారీ వాహనములు తిరుగుటకు అనుకూలంగా లేని మలుపు

## కొట్లాది రూపాయలతో రోడ్ వేసినా భారీ వాహనములు తిరుగుటకు అనుకూలంగా లేని మలుపు





కాకుమాను మండల న్యూస్ :- కాకుమాను మండలం లోని పాతకొల్లిమర్ల గ్రామంనుంచి ముట్లూరుమీదుగా లేమల్లపాడు వరకు ఏనిమిది కిలో మీటర్లవరకు కేంద్ర గ్రామీనాబివృది శాఖ నిధులతో పంచాయతి రాజ్ వారు నూతనంగా తారు రోడ్ ను నిర్మించ్చినారు. అయితే పాత కొల్లిమర్ల గ్రామం వద్ద వాగు పై వంతేనమలుపు భారీ వాహనములు తిరుగుటకు అనుకూలంగా లేదు ట్రాక్టర్స్, స్కూల్ సంబంధిత మినీ బస్సులు మాత్రమే తిరుగుటకు మలుపు అనుకూలం గా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి వంతేన వద్ద మలుపును భారీ వాహనములు తిరిగేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని ముట్లూరు, చిన్నలింగయ్యపాలెం, బీకే. పాలెం ప్రజలు కోరుతున్నారు. ఫలితంగా గుంటూరు నుండి ముట్లూరు వరకు తిరుగు చున్న ఆర్టీసీ బస్సులు ను కాకుమాను మండలకేంద్రం వరకు నడుపుటకు మార్గం సుగమౌతుంది.

# పదవీ విరమణ ఉద్యోగ జీవితంలో సహజం: ఎస్పీ పరితోష్ పంకజ్



క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న అశోక్ సూపరింటెండెంట్, జహీరుద్దీన్ ఆర్ఎస్ఐ, ఎం. మల్లేశం హెడ్ కానిస్టేబుల్, పి. అశోక్ కానిస్టేబుల్‌లకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి వారిని ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమని, ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది పోలీసు శాఖలో వివిధ హోదాల్లో, క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వహించి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. వారి సేవలు పోలీసు శాఖకు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.

# వరల్డ్ హార్ట్ డే సన్మానానికి ఎంపికైన జర్నలిస్ట్ మాగులూరి రాంబాబు..

## రాంబాబును ఘనంగా సత్కరించిన కేర్ హాస్పిటల్స్ యూనిట్..

## డాక్టర్ ఎం. సంజీవరావును అభినందించిన కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం..







**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల నోముల నర్సయ్య.** వరల్డ్ హార్ట్ డే ను పురస్కరించుకొని హైదరాబాదులోని కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి పలనాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన జర్నలిస్ట్ మాగులూరి రాంబాబు ఎంపికయ్యారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ఉన్న హోటల్ ఆమంత్రన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో జర్నలిస్ట్ మాగులూరి రాంబాబును కార్డియాక్ క్రిటికల్ కేర్ సర్జన్ డాక్టర్ ఎం.సంజీవరావు తదితరులు దుశాలువాలతో,ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తన గుండె సమస్యకు ఆపరేషన్ కి అవకాశం లేదని పలువురు కార్పొరేట్ వైద్యులు తేల్చి చెప్పినప్పటికీ హైదరాబాదులోని ముషీరాబాద్ కేర్ ఆస్పటల్ లో గుండె శస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం. సంజీవరావు మరియు మిత్ర బృందం కలిసి తనకు ఆపరేషన్ చేసి పునర్జన్మను ఇచ్చారని తెలిపారు.కేర్ హాస్పిటల్ లోని ప్రతి సిబ్బందిలో ప్రేమ, జాలి,దయ,కరుణతో కూడిన సేవా తత్పరత స్పష్టంగా కనబడ్డాయన్నారు.వారు అందించిన సేవలు కుటుంబ సభ్యుల సేవలను మరపించాయనిఅన్నారు.తనకు తల్లి జన్మనిస్తే..డాక్టర్ ఎం.సంజీవరావు పునర్జను ఇచ్చారని అన్నారు.డాక్టర్ సంజీవరావు మాటల్లోనే రోగికి సగం స్వస్థత జరిగినట్లు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సంజీవరావుతోపాటు కార్డియాలజీ వైద్యులు సూర్యప్రకాష్ రావు,జాన్ క్రిస్టఫర్,సుజిత్ కుమార్ త్రిపాఠి,డాక్టర్ గ్రేస్ మరియు తదితరులను హాస్పిటల్ సీఈవో డాక్టర్ భారతి అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ జెట్టి ప్రసన్నలత,దయాకర్, రాధ,చారి,మార్కెటింగ్ జియా,సుఫీ తదితరులు పాల్గొన్నారు.

# మార్బుల్ పనులు చేస్తుండగా విషాద ఘటన

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకుల మృతి



**చీరాల, సెప్టెంబర్ 30 (క్రైం కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో బుధవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. మార్బుల్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం తోటవారిపాలెం, రంగారావుపేటకు చెందిన దాసరి దిలీప్ ఇంట్లో మార్బుల్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో కత్తి ఇస్సాకు (22), తిరువీధుల శ్యామ్ (21) అనే ఇద్దరు యువకులు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఇద్దరు యువకులు మృతి చెందడంతో తోటవారిపాలెం, రంగారావుపేట ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# పల్లె పండుగ-3.0 కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలనలో పల్లెలకు కొత్త శోభ.





**తిరువూరు: క్రైమ్ కౌంటర్ న్యూస్ (ప్రతినిధి)** తిరువూరు మండలంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పల్లె పండుగ -- 3.0 కార్యక్రమంలో భాగంగా కోకిలంపాడు, మల్లెల, ఆంజనేయపురం గ్రామాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు శంకుస్థాపనలు చేశారు. కోకిలంపాడు గ్రామం రూ.36 లక్షలు. మల్లెల గ్రామం రూ.36 లక్షలు. ఆంజనేయపురం గ్రామం రూ.18 లక్షలతో మొత్తం రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ల ద్వారా గ్రామాల్లో రహదారి సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి గ్రామాల అభివృద్ధికి ఈ రహదారులు దోహదపడనున్నాయి.కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తోంది. ఈ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు.ఆంజనేయపురం గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న యాట రాఘవరావుని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా రాఘవరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మెరుగైన వైద్యం కోసం బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌కు రిఫర్ చేయించారు. అవసరమైన వైద్య సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జలసిరి పనులపై దృష్టి పెట్టాలి.

## ఎక్కువ మంది కూలీలతో పనులు చేపట్టాలి: మంత్రి సీతక్క.





**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:** గ్రామాల్లో ఎక్కువ మంది కూలీలతో పనులు చేపట్టాలని, జలసిరి పనులకు ప్రాధాన్యమివ్వాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. బుధవారం రామన్నపేట రైతువేదికలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు ఎక్కువగా ఉపాధి కల్పించేలా పనులు చేపట్టాలని సూచించారు. జలసిరి పనులను పెద్దఎత్తున చేపట్టి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో ఎంపీడీవో రాములు, ఎంపీవో రఫీ, ఏపీవో వెంకన్న, సర్పంచ్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార అభివృద్ధికి సరికొత్త ఆలోచనలు అవసరం

## సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో బిజినెస్ మీటింగ్



**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:** నాగోల్ నుంచి బండ్లగూడ వెళ్లే మార్గంలోని పీబీఆర్ కన్వెన్షన్‌లో సిరి మహాలక్ష్మి ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో బిజినెస్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అండ్ ఎండి కళ్ళం వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వ్యాపార భాగస్వాములు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, లైఫ్ స్కిల్స్ కోచ్ వేణుగోపాల్ లక్ష్మీపురం గెస్ట్ స్పీకర్‌గా హాజరై వ్యాపార అభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, సేల్స్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో బిజినెస్ బిల్డింగ్ టిప్స్, సేల్స్ సైకాలజీ, సంస్థ వ్యాపార పురోగతి, రిక్రూట్‌మెంట్ తదితర అంశాలపై చర్చించారు. వ్యాపారంలో లక్ష్యాలను నిర్దేశించుకోవడం, కష్టమర్ల అవసరాలను అర్థం చేసుకోవడం, సమర్థవంతమైన కమ్యూనికేషన్‌తో సేల్స్‌ను మెరుగుపరచడం వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. అనంతరం సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన అచీవర్స్‌ను ఘనంగా సన్మానించి, పలువురికి టాటా ఎఐజి ద్వారా 10 లక్షల సమ్ అస్సూర్డ్ ఇన్సూరెన్స్ చేపించి సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలిపారు. సంస్థ భవిష్యత్ కార్యాచరణ, వ్యాపార విస్తరణకు సంబంధించిన పలు అంశాలను సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఎంఐడి ఫౌండర్ అండ్ ఎండి కళ్ళం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధితో పాటు ప్రతి సభ్యుడి వ్యక్తిగత, వృత్తిపరమైన ఎదుగుదలకు అవసరమైన అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. నిబద్ధతతో పని చేసిన ప్రతి ఒక్కరికి సంస్థ సహకారం ఎప్పటికి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అండ్ సీఈఓ హనీమీ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అసోసియేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురం గుట్టల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

## కుళ్లిపోయిన స్థితిలో సుమారు 50-60 ఏళ్ల వృద్ధుడి శవం

## ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని చౌటుప్పల్ ఇన్ స్పెక్టర్ విజ్ఞప్తి

**క్రైం కౌంటర్ న్యూస్ సెప్టెంబర్ 30:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపురం ఆర్‌టీవో కార్యాలయం పక్కన ఉన్న గుట్టల ప్రాంతంలో గుర్తుతెలియని ఒక వ్యక్తి (సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు) మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. బుధవారం గుట్టల వైపు వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గమనించి చౌటుప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శవం పూర్తిగా డీకంపోజ్ (కుళ్లిపోయిన) స్థితిలో ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సదరు వ్యక్తి మృతికి గల కారణాలు, అతని వివరాలను తెలుసుకునేందుకు దర్యాప్తు తీవ్రతరం చేశామని చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్ తెలిపారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.